IRS PUBLICATIONS
irspublications12@gmail.com

Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సోమవారం, 19 ఆగస్టు 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 71 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

## సోదర సోదరీమణుల ప్రేమకు ప్రతీకే

# రక్షాబంధన్

### శ్రావణ పౌర్ణమి నాడు నిర్వహించుకునే రాఖీ పండుగ

సోదర సోదరీమణుల ప్రేమకు ప్రతీకే రక్షాబంధన్.... ఈ పర్వదినాన్ని శ్రావణ పౌర్ణమి నాడు నిర్వహించుకుంటారు. అసలు ఆ రాఖీ పండుగ విశిష్టత తెలుసుకుందామా.. రాఖీ పౌర్ణమి, రక్షాబంధన్, రాఖీగా పిలవబడే ఈ పండుగ సోదర సోదరీమణులు అత్యంత పవిత్రంగా, వారి బంధం పటిష్టంగా ఉండాలని జరుపుకునే పండుగ. సోదర సోదరీమణులు ఒకరికి ఒకరు అండగా ఉంటామని భరోసా ఇచ్చే పండుగ. మానవ సంబంధాలకు, అనుబంధాలకు ప్రతీకగా నిలిచే పండుగ. ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పూర్ణిమ అని కూడా అంటారు. అన్నా చెల్లెళ్ళు , అక్కా తమ్ముళ్ళ మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ.

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):

**అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి**

దేశవ్యాప్తంగా చాలా ఘనంగా రాఖీ పౌర్ణమి జరుపుకుంటారు. ఒకప్పుడు ఉత్తర, పశ్చిమ భారతదేశాలలోని ప్రజలు మాత్రమే అపూర్వంగా జరుపుకునే ఈ పండుగ ఇప్పుడు దేశ వ్యాప్తంగా ప్రతీ ఒక్కరు జరుపుకుంటున్నారు. సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి ఎప్పుడూ అన్న తనకు రక్షగా, తాను అన్నకు అండగా ఉండాలని కోరుకుంటుంది. సోదరి కట్టిన రక్షాబంధనాన్ని స్వీకరించిన అన్న తానెప్పుడూ చెల్లెలికి రక్షగా ఉంటానని రక్షా బంధనం ద్వారా తెలియజేస్తారు. ఇంతటి విశిష్టమైన రాఖీ పండుగను జరుపుకోవటం వెనుక పెద్ద చరిత్రనే ఉంది. ఈ పండుగను జరుపుకునే ఆచారం వెనుక ఆసక్తికరమైన అంశాలు ఉన్నాయి.

**రాఖీ పండుగ వెనుక ఉన్న చరిత్ర**

పూర్వం దేవతలకు రాక్షసులకు మధ్య చాలా కాలంపాటు యుద్ధం సాగింది. దాదాపు పుష్కర కాలం పాటు సాగిన

మిగతా 2లో..



ఒకానొక టైంలో రాష్ట్రమంతా మాట్లాడుకున్న పేరు.. జోగి రమేష్. ఆయన భాష చూసి వైసీపీ నాయకులే ముక్కన వేలేసుకున్న సందర్భాలు బోలెడు. జోగి రమేష్ మాట్లాడిన బూతులు విని.. ఎంతైనా ఇంతలా శృతిమించకూడదని అనుకున్న వైసీపీ నేతలు ఎంతోమంది ఉన్నారు. అసెంబ్లీ కదా అని ఆగలేదు.. బహిరంగ సభ అని చూడలేదు.. ప్రెస్‌మీట్లలోనూ తగ్గలేదు. అప్పటి వరకు అడపాదడపా నోరు పారేసుకుంటున్నా అంత పేరు రాలేదు గానీ.. ఎప్పుడైతే చంద్రబాబు ఇంటిపైకి వెళ్లారో అప్పటి నుంచి రాష్ట్రం మొత్తం జోగి రమేష్ పేరు మారుమోగిపోయింది. అప్పట్లో పొలిటికల్ సర్కిల్‌లో చెప్పుకున్నదేంటంటే.. చంద్రబాబు ఇంటి మీదకు వెళ్లడమే జోగి రమేష్‌కు మంత్రి పదవిని కట్టబెట్టిందని కూడా అనుకున్నారు.

కొడాలి నాని స్థానంలో జోగి రమేష్‌ను తీసుకురాబోతున్నారని ఆనాడే మాట్లాడుకున్నారు. కనీసం 40, 50 కార్లేసుకుని.. వందలాది అనుచరులను వెంటేసుకొని.. కరకట్ట మీదుగా చంద్రబాబు ఇంటిపైకి వెళ్లారు. అయ్యన్న చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉంటే.. అయ్యన్న నివాసం వద్ద నిరసన చేపట్టాలి. లేదా ఆయన ఇంటిని ముట్టడించాలి. కాని, జోగి రమేష్ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించారు. ఈ ఇన్సిడెంట్ తరువాతనే జోగి రమేష్‌కు మంత్రి పదవి వచ్చింది. అయినా సరే.. ఎక్కడా హుందాగా వ్యవహరించలేదన్న విమర్శలు ఎదుర్కొన్నారు. సాక్షాత్తు వైఎస్ జగన్ సమక్షంలోనే చంద్రబాబు, పవన్ కల్యాణ్, రఘురామకృష్ణరాజును నానా మాటలు అన్నారు.

# జెట్ స్పీడుగా రియాక్షన్..

## నాటి బూతులకు.. నేడు ప్రతి చర్యలు

### అడపాదడపా నోరు పారేసుకున్న మాజీ మంత్రి
### అధికారం చేతులు మారడంతో కేసులతో ఉక్కిరిబిక్కిరి
### పొలిటికల్ సర్కిల్‌లో పావుగామారిన వైసీపీ నేత

అమరావతి,ఆగస్ట్16(సూర్యవాస్తవం): అమరావతిలోని-5 జోన్‌లో పేదలకు ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు శంకుస్థాపన చేసిన సందర్భంలో.. కేవలం జోగి రమేష్‌కు మాత్రమే మాట్లాడే అవకాశం ఇచ్చారు. ఆ క్రమంలో ప్రాస కోసం పాకులాడారో.. అలవాటులో పొరపాటో గానీ.. పవన్ కల్యాణ్ పార్టీలను మార్చుతారు.. డ్యాష్‌డ్యాష్ అంటూ మాట్లాడారు. అప్పట్లో ఇదే అతిపెద్ద సంచలనం. మరీ దారుణమైన బూతు పోనీ.. అసెంబ్లీలో అయినా మాట జారకుండా ఉన్నారా అంటే.. అదీ లేదు. ఆయన మాట్లాడిన మాటల్లోని కొన్ని పదాలు ప్రజలకు వినిపించకుండా బీప్‌లు వేయాల్సిన పరిస్థితి. అంత దారుణమైన బూతులు మాట్లాడారు. ఇక ప్రెస్‌మీట్లలోనూ అదే వరస. మాట్లాడితే చంద్రబాబు, పవన్ కల్యాణ్ పేర్లు తీస్తూ దారుణంగా విమర్శించే వారు. కనీస గౌరవం లేకుండా ఏకవచన సంభోదనే. అధికారంలో ఉన్నాం, బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నాం అన్న సోయి లేకుండా మాట్లాడేవారు. చంద్రబాబు ఇంటి మీదకు కేవలం వినతిపత్రం ఇవ్వడానికే వెళ్లానని ఇవాళ అంటున్నారు కదా. కాని, మంత్రిగా ఉన్నప్పుడు ఏమనే వారో తెలుసా. ఒకసారి ప్రెస్‌మీట్‌లో నారా లోకేష్‌ను విమర్శిస్తూ.. 'నేను నీ ఇంటికే వచ్చా.. మీ నాన్ననే ఉరికించాం.. నువ్వెంత' అని కామెంట్ చేశారు. చంద్రబాబు అంటే కేవలం కుప్పం ఎమ్మెల్యేనే అనుకున్నారేమో. కాదు. అపోజిషన్ లీడర్ అయినా సరే ఎన్ఎస్‌జీ భద్రత ఉన్న పొలిటీషియన్. అలాంటి నేత ఇంటిపై దాడి చిన్న కేసు కాదు. అధికారంలో ఉన్నంత వరకు ఆ కేసు తెరపైకి రాలేదు. ఇప్పుడు అధికారం మారింది కాబట్టి ఒక్కో కేసు బయటకు తీస్తున్నారు. ఈ కేసులో కచ్చితంగా అరెస్ట్ అవుతానని,

మిగతా 2లో..





# సుప్రీంకోర్టు మెట్లెక్కిన కోల్‌కతా కేసు

- సుమోటోగా కేసును స్వీకరించిన సుప్రీం
- బాధితుల పేర్లను గోప్యంగా ఉంచాలన్న ధర్మాసనం
- సుప్రీం విచారణతో దర్యాప్తు మరింత వేగం
- హత్యాచార నిందితుడికి సీబీఐ "సైకలాజికల్ టెస్ట్‌లు"




పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్‌జి కర్ హాస్పిటల్‌లో ట్రైనీ డాక్టర్ పై దారుణ లైంగికదాడి, హత్య ఘటన దేశాన్ని కుదిపేస్తున్నది. ఇప్పటికీ దేశవ్యాప్తంగా ఈ ఘటనపై ఆందోళనలు జరుగుతున్నాయి. మహిళలకు భద్రత, ట్రైనీ డాక్టర్ కేసులో న్యాయం కావాలని ఆందోళనకారులు రోడ్డెక్కారు. ఇప్పటికీ కోల్‌కతా వీధుల్లో నిరసనకారుల నినాదాల హోరు కొనసాగుతూనే ఉన్నది. ఈ నేపథ్యంలోనే ఈ కేసులో కీలక మలుపు ఎదురైంది. సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించింది. మంగళవారం నుంచి సీజేఐ డీవై చంద్రచూడ్ సారథ్యంలోని ధర్మాసనం ఈ కేసును విచారిస్తుంది. ఈ ఘటనపై మమతా బెనర్జీ సర్కారు కూడా సీరియస్‌గా రియాక్ట్ అయింది. ఘటన జరిగిన

మిగతా 2లో..



## సోమశిల జలాశయాన్ని పరిశీలించనున్న సీఎం చంద్రబాబు

### శ్రీసిటీలోని బిజినెస్ సెంటర్‌లో భూమిపూజ
### ఫాక్స్‌కాన్ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం

నేడు సోమశిల జలాశయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించనున్నారు. శ్రీసిటీలో 8 పరిశ్రమలకు భూమి పూజ చేయడంతో పాటు మరో 16 పరిశ్రమలను ప్రారంభించనున్నారు. అలాగే ఐదు పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి ఎంవోయూలు కుదుర్చుకోనున్నారు. శ్రీసిటీలోని బిజినెస్ సెంటర్‌లో భూమిపూజ, ప్రారంభోత్సవాల తర్వాత ఫాక్స్‌కాన్ పరిశ్రమల ప్రతినిధులతో సీఎం ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. అనంతరం వివిధ పరిశ్రమల సీఈవోలతో సమావేశం నిర్వహించనున్నారు. శ్రీ సిటీ లో కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు సోమశిల ప్రాజెక్టును సీఎం చంద్రబాబు పరిశీలించనున్నారు. అనంతరం అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.

# యూపీఎస్సీకి బదులుగా ప్రత్యామ్నాయ నియామకాలా?

### భారత రాజ్యాంగంపై దాడి చేస్తున్నారు
### లేటరల్ రిక్రూట్‌మెంట్‌పై రాహుల్ ఆగ్రహం



కేంద్ర ప్రభుత్వంపై మరోసారి ఫైరయ్యారు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ. ప్రభుత్వ శాఖలు లేదా సంస్థల్లో లేటరల్ ఎంటీ పద్ధతిన నియామకాలు చేపట్టడాన్ని ఆయన తప్పుబట్టారు. యూపీఎస్సీకి బదులుగా ప్రత్యామ్నాయ మార్గంలో నియామకాలు చేపడుతూ భారత రాజ్యాంగంపై దాడి చేస్తున్నారంటూ ఆయన కేంద్రంపై సీరియస్ అయ్యారు. అయితే, లేటరల్ ఎంట్రీ పద్ధతిలో 45 మంది సంయుక్త కార్యదర్శులు, ఉప కార్యదర్శుల నియామకానికి సంబంధించి యూపీఎస్సీ దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ విధాన్నాన్ని ఆయన సోషల్ మీడియా ద్వారా ఖండించారు. ఆ పోస్ట్‌లో రాహుల్ ఇలా పేర్కొన్నారు. 'ఉన్నత స్థానాల్లో ఇప్పటికే అణగారిన వర్గాలకు ప్రాతనిథ్యం దక్కడంలేదు. ఈ విషయాన్ని కేంద్రం

మిగతా 2లో..

## గుండెపోటుతో ఇండియన్ కోస్ట్‌గార్డ్ డీజీ రాకేష్ మృతి

ఇండియన్ కోస్ట్ గార్డ్ డైరెక్టర్ జనరల్ రాకేష్ పాల్ గుండెపోటుతో మరణించారు. ఆదివారం రాత్రి చెన్నైలో తుది శ్వాస విడిచారు. సమాచారం ప్రకారం.. రాకేష్ పాల్ అనారోగ్యంతో బాధపడుతూ రాజీవ్ గాంధీ జనరల్ హాస్పిటల్ లో ఆదివారం ఉదయం చేరారు. వైద్యులు ఆయనను పరీక్షించి యాంజియో టెస్ట్ కూడా చేయించారు. కానీ ఆయనను రక్షించలేకపోయారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆసుపత్రికి వెళ్లి రాకేశ్ పాల్‌కు

మిగతా 2లో..

## భూ అక్రమాలను సహించేది లేదు

### ప్రభుత్వ భూముల పరిరక్షణకై డిజిటల్ మ్యాపింగ్
### ఏపీ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆర్పి సిసోడియా
### ఉత్తరాంధ్రలో మూడు రోజులు సిసోడియా పర్యటన

ఏపీ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆర్పి సిసోడియా ఉత్తరాంధ్రలో మూడు రోజులు పర్యటన చేపట్టారు. ఉమ్మడి విజయనగరం విశాఖ జిల్లాల్లో భూముల అక్రమాలపై, కబ్జాలపై బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. కబ్జాకు గురైన భూములను నేరుగా పరిశీలించి అధికారులతో సమీక్షిస్తున్నారు.

మిగతా 2లో..



# సెప్టెంబర్ నెలలో పూర్తిస్థాయి బడ్జెట్

### కసరత్తు చేస్తున్న ఏపీ ప్రభుత్వం
### నేటినుండి వివిధ శాఖలతో ఆర్థిక శాఖ భేటీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టే విషయమై ఏపీ ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. సెప్టెంబర్ నెలలో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టే అవకాశం ఉంది. ఈ నెల 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకు వివిధ శాఖలతో ఆర్థిక శాఖ వరుస సమావేశాలు కానుంది.

బడ్జెట్ అంచనాలు పంపాలని కోరుతూ అన్ని శాఖల ఉన్నతాధితారులకు ఆర్థిక శాఖ సర్కులర్ జారీ చేసింది. కొత్త ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని అంచనాలు పంపాల్సిందిగా ఆర్థిక శాఖ సూచనలు చేసింది. ఇక, ఈ నెల 31వ తేదీలోగా అన్ని శాఖలు బడ్జెట్ అంచనాలను పంపాలని ఆర్థిక శాఖ కోరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెండు సార్లు ఓటాన్ అకౌంట్ బడ్జెట్టుతో ఏపీ సర్కార్ నెట్టుకొస్తుంది.ఇక, మరోవైపు, కేంద్ర ప్రభుత్వం జూలై 23న ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చేసిన కేటాయింపులకు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు. అలాగే, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, హోం మంత్రి అమిత్ షాలకూ ఇదే విషయాన్ని విన్నవించారు.

## తిరుపతి అగ్ని ప్రమాదంపై అనుమానం

### టీటీడీలో రూ.100కోట్లు చేతులు మారాయి
### కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్



టీడీలో రూ.100కోట్ల అవినీతి జరిగిందని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ ఆరోపించారు. ఆరు నెలల క్రితం గత ప్రభుత్వ హయాంలో రూ.100 కోట్ల డబ్బులు చేతులు మారాయని తెలిపారు. సత్రాల పేరిట దాదాపు రూ.1200 కోట్లకు పైగా ఓ ప్రైవేట్ సంస్థకు కాంట్రాక్టు ఇచ్చారన్నారు. అదే విధంగా

మిగతా 2లో..

## ప్రముఖ గాయని పి సుశీలకు అస్వస్థత..

**హుటాహుటిన చెన్నైలో ఆస్పత్రికి తరలింపు**
**ఆరోగ్యం నిలకడగా ఉందన్న వైద్యులు**

ప్రముఖ గాయని, పద్మభూషణ్ గ్రహీత పి.సుశీల అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను హుటాహుటిన చెన్నైలోని కావేరి ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు డాక్టర్లు. ప్రస్తుతం పి. సుశీల వయసు 86 సంవత్సరాలు. వయో భారంతో పాటు గత కొంతకాలంగా ఆనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు పి సుశీల. శనివారం అర్ధరాత్రి ఒక్కసారిగా ఆమె అస్వస్థతకు

మిగతా 2లో..

## సోదర సోదరీమణుల ప్రేమకు ప్రతీకే
# రక్షాబంధన్

మొదటిపేజీ తరువాయి..

యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు, అమరావతిలో తలదాచుకున్నాడట. భర్త నిస్సహాయతను చూసిన ఇంద్రాణి రాక్షసులను ఓడించటానికి తరుణోపాయం ఆలోచిస్తుంది. భర్త దేవేంద్రుడికి యుద్ధం చేయాలనే ఉత్సాహాన్ని కల్పించాలని సంకల్పిస్తుంది. అయితే సరిగ్గా ఆ రోజే శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరులను, లక్ష్మీనారాయణులను పూజించి ఇంద్రాణి రక్షను దేవేంద్రుడు చేతికి కడుతుంది. ఇక దేవతలందరూ కూడా ఆ రక్షలను ఇంద్రుడి చేతికి కట్టి యుద్ధానికి పంపిస్తారు. అలా వెళ్ళిన



ఇంద్రుడు యుద్ధంలో గెలిచి తిరిగి త్రిలోకాధిపత్యాన్ని సంపాదిస్తాడు. ఆ విధంగా ప్రారంభమైంది. రక్షాబంధనం. అప్పటినుండి ఇప్పటివరకు రాఖీ పండుగ ప్రతి ఒక్కరు జరుపుకునే పండుగగా మారింది.

**ద్రౌపదీ శ్రీకృష్ణుల కథ, లక్ష్మీదేవి బలిచక్రవర్తిల కథ**

దేవదానవుల యుద్ధంతో మొదలైన రాఖీ పండుగ నాటి నుండే ఆచారంగా కొనసాగుతుంది. ఈ కథ మాత్రమే కాదు రక్షాబంధనం గురించి ఇంకా బోలెడన్ని పురాణ కథలు ప్రచారంలో ఉన్నాయి. శ్రీకృష్ణుడు శిశుపాలుని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించినప్పుడు కృష్ణుడు చూపుడువేలుకు గాయం అయ్యిందట. అది గమనించిన ద్రౌపతి తన పట్టు చీర కొంగు చూపి కృష్ణుడి చేతికి కట్టు కట్టిందట. అప్పుడు శ్రీకృష్ణుడు ఎల్లవేళలా అండగా ఉంటానని ద్రౌపతికు హామీ ఇచ్చారని చెప్తారు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను శ్రీకృష్ణుడు కాపాడారని కూడా ఒక కథ ప్రచారంలో ఉంది. ఇక బలి చక్రవర్తి శ్రీమహా విష్ణువును పాతాళలోకానికి తీసుకువెళ్ళిన సమయంలో, ఆయనను తిరిగి తీసుకు రావటం కోసం లక్ష్మీ దేవి బలిచక్రవర్తికి రాఖీ కట్టి రక్షణ కల్పించాలని కోరినట్టు చెప్తారు. అప్పుడు విష్ణుమూర్తిని బలిచక్రవర్తి లక్ష్మీదేవి వద్దకు పంపినట్టు కథ ఉంది.

**మానవ సంబంధాల మెరుగుదలకు దోహదం చేసే పండుగ రాఖీ**

ప్రతి ఒక్కరు రాఖీ పండుగను తమ అనుబంధాలకు ప్రతీకగా జరుపుకుంటారు. హిందూ సాంప్రదాయం ప్రకారం శ్రావణ మాసంలో జరుపుకునే ఈ పండుగను మన దేశ వ్యాప్తంగా సోదరులు సోదరీమణులు తమ మధ్య ఉన్న ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకుంటారు. మానవ సంబంధాల మెరుగుదలకు, సమాజంలో ప్రస్తుతం అవసరంగా మారిన మానవ విలువలకు రాఖీ పండుగ అద్దం పడుతుంది. రాఖీ పండుగను రక్తం పంచుకుని పుట్టిన సోదర సోదరీమణుల మధ్యనే జరుపుకోవాలని లేదు. ఏ బంధుత్వం ఉన్నా లేకపోయినా సోదరుడు, సోదరి అన్న భావన ఉన్న ప్రతి ఒక్కరూ రక్షాబంధనాన్ని కట్టి వారు ఒకరికి ఒకరు అండగా ఉన్నామని చెప్పవచ్చు.

## సుప్రీంకోర్టు మెట్లెక్కిన
# కోల్‌కతా కేసు

మొదటిపేజీ తరువాయి..

ఉదయమే పోలీసులు స్పాట్‌కు వెళ్లి వీడియో రికార్డు చేశారు. వీడియో రికార్డింగ్‌లో విచారణ చేశారు. బాధిత కుటుంబం కూడా మమతా బెనర్జీ ప్రభుత్వంపై నమ్మకముంచి రాష్ట్ర పోలీసుల విచారణకు అంగీకారం తెలిపింది. కానీ, ఆ తర్వాత ఈ కేసును సీబీఐ టేకప్ చేసింది. నిరసనకారులను అదుపులో పెట్టే క్రమంలో పోలీసులు లాఠీ చార్జ్ చేశారు. దీంతో ఇక్కడ పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఇదిలా ఉండగా.. ఈ ఘటన చుట్టూ అనేక అవాస్తవ ప్రచారాలు కూడా జరుగుతున్నాయి. ఆమె మెడ ఎముక విరిగిందని, బాడీలో 150 గ్రాములు సెమెన్ లభించిందని, ఇలా కొన్ని ప్రచారాలు జరిగాయి. ఇవి అవాస్తవాలని పోలీసులు కొట్టిపారేశారు. ఎముకలు విరగలేవని, అలాగే.. సెమెన్‌ను మిల్లీలీటర్లలో కొలుస్తారని, ప్రచారంలో ఉన్నట్టుగా 150 గ్రాముల సెమెన్ అంటే వందల మంది భాగస్వాములైనట్టు అనుకోవాల్సి ఉంటుందని, కానీ, అదంతా అవాస్తవం అని




ప్రస్తుతం సీబీఐ ఈ కేసును దర్యాప్తు చేస్తున్నది. ఘటన జరిగిన ఆర్‌జీ కర్ హాస్పిటల్ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ రాజీనామా చేశారు. సీబీఐ ఈ సందీప్ ఘోష్, కేసులో ప్రధాన నిందితుడైన సంజయ్ రాయ్ సహా మొత్తం 40 మందిని విచారిస్తున్నది. ఇప్పటికే ఘోష్‌ను 23 గంటలపాటు ఏకధాటిగా ప్రశ్నలు గుప్పించి విచారణ జరిపింది. కాగా, నిందితుడు సంజయ్ రాయ్ మానసిక పరిస్థితిని విశ్లేషించాలని సీబీఐ భావిస్తున్నది. అందుకే సైకో అనాలసిస్ టెస్టు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే ఫోరెన్సిక్ టీమ్ ఢిల్లీ నుంచి కోల్‌కతాకు చేరుకుంది. ఇవాళ లేదా రేపు ఈ టెస్టు జరగొచ్చు. సంజయ్ రాయ్ మానసిక పరిస్థితి, నేర ప్రవృత్తి వంటి విషయాలను ఈ టెస్టు ద్వారా తెలుసుకోనున్నారు. సుప్రీంకోర్టు విచారణతో ఈ దర్యాప్తు మరింత వేగం సంతరించుకోవచ్చు. దర్యాప్తు చేయడానికి ప్రత్యేక కమిటీ లేదా దర్యాప్తు బృందాన్ని కూడా ఏర్పాటు చేసే అవకాశం ఉన్నది. కాగా, ఈ ఘటనకు సంబంధించి ఆందోళనలు కోల్‌కతాలో ఇంకా ఉధృతంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే హాస్పిటల్ వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు. డ్యురండ్ కప్ మ్యాచ్ ఇవాళ కోల్‌కతాలో జరగాల్సింది. కానీ, నిరసనకారులు అడ్డుకున్నారు. దీంతో నిర్వాహకులు మ్యాచ్‌ను రద్దు చేశారు. పోలీసులు ఖండించారు. ఇలాంటి ఘటనల్లో బాధితుల పేర్లను గోప్యంగా ఉంచాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే నిందితుడు సంజయ్ రాయ్‌కి కోర్టు అనుమతితతో బ్రెయిన్ మ్యాపింగ్, లై డిటెక్టర్, నార్కో అనాలిస్ వంటి పరీక్షలు నిర్వహించేందుకు సీబీఐ సిద్ధమైంది. మరోవైపు ఇతడి మానసిక స్థితిని అంచనా వేసేందుకు సీబీఐ " సైకలాజికల్ టెస్టు"ని నిర్వహిస్తోంది. ఈ పరీక్షకు కోర్టు అనుమతి అవసరం లేదు. ఈ పరీక్ష నిర్వహించేందుకు నిన్న కోల్‌కతాకు ఐదుగురు సభ్యులతో కూడిన సీబీఐ వైద్యుల బృందం చేరుకుంది. ముందుగా వీరు సంజయ్ రాయ్‌ని ప్రశ్నించనున్నారు. మరోవైపు బాధితురాలి మృతదేహం లభించిన సెమినార్ హాలు నుంచి ఆధారాలు సేకరించడానికి సీబీఐ ఫోరెన్సిక్ టీం మూడో రోజు కూడా ఆర్జీకర్ ఆస్పత్రిలోనే ఉంది. సైకలాజికల్ టెస్టులో నిందితుడి మానసిక విశ్లేషణ చేసి అంచనా వేయనున్నారు. ఇది అండర్ ట్రయల్స్‌లో వారి అలవాట్లు, దినచర్య, ప్రవర్తనను అర్థం చేసుకోవడానికి చేస్తారు. ఈ పరీక్షలో, దర్యాప్తు సంస్థ బృందం రాయ్ వాయిస్‌ని లేయర్డ్ వాయిస్ విశ్లేషణలో ఉంచవచ్చు, అంటే లై-డిటెక్టర్ పరికరం, దాని ద్వారా అతను నిజమే చెబుతున్నాడో లేదో నిర్ధారించుకోవచ్చు.

# జెట్ స్పీడుగా రియాక్షన్..

మొదటిపేజీ తరువాయి..

3 నెలల తరువాత బయటికొస్తానని కొన్ని వారాల ముందే ఒప్పుకున్నారు జోగి రమేష్.రాజకీయంగానూ జోగి రమేష్ తప్పటడుగులే వేశారంటారు రాజకీయ విశ్లేషకులు. తనది మైలవరం నియోజకవర్గం అని చెప్పుకుంటారు గానీ.. అక్కడ ఒక్కసారి కూడా గెలిచింది లేదు. తన నియోజకవర్గం కాకపోయినా.. పెడన నుంచి పోటీ చేస్తే 2009, 2019లో గెలిపించారు అక్కడి ప్రజలు. అయినా సరే.. మైలవరంలో రాజకీయాలు చేశారు. మైలవరంలో జోగి రమేష్ జోక్యాన్ని వైఎస్ జగన్ సైతం చూసీచూడనట్టు ఉండడం వల్లే వసంత కృష్ణప్రసాద్ పార్టీ నుంచి బయటకు రావాల్సి వచ్చింది. ఆ నియోజకవర్గంలో వైసీపీ డిస్టర్బ్ అవడానికి ప్రధాన కారణం ఎవరని అడిగితే.. అన్ని వేళ్లూ జోగి రమేష్ వైపే చూపిస్తాయి. పైగా పెడనపై జోగి రమేష్ ఫోకస్ పెట్టకపోవడంతో ఆ నియోజకవర్గం నుంచి పెనమలూరుకు మార్చారు. మొత్తంగా ఈ మూడు నియోజకవర్గాల్లోనూ వైసీపీ ఓడిపోయింది. ఇందుకు కారణం ఎవరయా అని ప్రశ్నిస్తే.. మళ్లీ జోగి రమేష్ వైపే వేళ్లు చూపిస్తున్నారు వైసీపీ నేతలు. ఇక.. జోగి రమేష్ కుమారుడు జోగి రాజీవ్ గురించి. అగ్రిగోల్డ్ భూముల వ్యవహారంలో జోగి రాజీవ్‌ను అరెస్ట్ చేశారు. ఇంతకీ.. ఏంటీ అగ్రిగోల్డ్ భూమి రగడ..? ఏసీబీ దర్యాప్తు అధికారులు చెప్పేదేంటంటే.. అగ్రిగోల్డ్ స్కామ్‌లో భాగంగా సర్వే నెంబర్-87 భూమిని సీఐడీ అటాచ్ చేసింది. సీఐడీ అటాచ్ చేశాక.. దీన్ని ఎవరూ కొనడానికి వీల్లేదు. ఈ సర్వే నెంబర్-87 పక్కనే.. ఎలాంటి వివాదాలు లేని సర్వే నెంబర్-88లో భూమిని కొన్నారు జోగి రాజీవ్ అండ్ ఆయన బాబాయ్ జోగి వెంకటేశ్వరరావు. కొద్ది రోజుల తర్వాత సర్వే నెంబర్ తప్పు పడిందంటూ 88వ నెంబర్‌ను 87వ నెంబర్‌గా మార్చుకున్నారు. కొన్ని నెలల తర్వాత అదే స్థలాన్ని వైసీపీ కార్పొరేటర్‌కి అమ్మేశారు. ఇలా అగ్రిగోల్డ్ భూములను కబ్జా చేశారనేది ఏసీబీ అభియోగం. సీఐడీ అటాచ్ చేసిన భూములు ఎవరైనా కొంటారా అనేది జోగి రమేష్ వర్షన్ అయితే.. జోగి రాజీవ్ మాత్రం 'అందరూ ఎలా కొన్నారో తామూ అలాగే కొన్నాం' అంటూ మాట్లాడారు. అంటే.. తెలిసీ అగ్రిగోల్డ్ భూములు కొన్నారా? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్. తన కుమారుడు రాజీవ్ అమాయకుడని జోగి రమేష్ చెబుతున్నారు గానీ.. పెనమలూరు ఎన్నికల ప్రచారంలో రాజీవ్ చేసిన రచ్చ అంతా ఇంతా కాదని చెబుతుంటారు టీడీపీ నేతలు. మీసాలు మెలేసి 'దమ్ముంటే చూసుకుందాం రండి' అని సవాలు చేయడాన్ని ఇప్పటికీ మరిచిపోలేదంటున్నారు. జరిగినవన్నీ గమనిస్తున్న కూటమి పెద్దలు.. కర్మ రిటర్న్స్ అంటే ఇదే కాబోలు అని మాట్లాడుకుంటున్నారు. అటు ప్రభుత్వం కూడా ఎలాంటి తొందరపాటు చర్యలకు పోవడం లేదు. పూర్తి ఆధారాలు దొరికిన తర్వాతనే.. న్యాయపరంగా తప్పించుకోలేని విధంగా దిగ్బంధనం చేసిన తర్వాతనే.. అరెస్టుల జోలికి వెళ్తున్నట్టు కనిపిస్తోంది. మొత్తానికి అధికారంలో ఉన్నప్పుడు జరిగిన కొన్ని పరిణామాల కారణంగా.. జోగి ఫ్యామిలీ మొత్తం ఇరకాటంలో పడినట్టైంది.

## గుండెపోటుతో ఇండియన్ కోస్ట్‌గార్డ్ డీజీ రాకేష్ మృతి

మొదటిపేజీ తరువాయి..

నివాళులర్పించారు. రాకేశ్ పాల్ భౌతికకాయాన్ని ఢిల్లీకి తీసుకురానున్నారు. ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఐసీజీ) డీజీ మృతి పట్ల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంతాపం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. సమర్థత, నిబద్ధత కలిగిన అధికారి. ఆయన నాయకత్వంలో ఐసీజీ భారతదేశ సముద్ర భద్రతను బలోపేతం చేయడంలో గొప్ప పురోగతిని సాధిస్తోంది. ఆయన మృతి చెందిన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి." అని సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. చెన్నైలోని కోస్ట్ గార్డ్ యొక్క మారిటైమ్ రెస్క్యూ, కోఆర్డినేషన్ సెంటర్ యొక్క కొత్త భవనాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ రోజు ప్రారంభించారని తెలిసిందే. వేడుకను సమన్వయం చేసేందుకు ఇండియన్ కోస్ట్ గార్డ్ డైరెక్టర్ జనరల్ రాకేష్ పాల్ చెన్నైకి వచ్చారు.రాకేష్ పాల్ ఉత్తరప్రదేశ్ నివాసి. గతేడాది ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఐసీజీ) 25వ డైరెక్టర్ జనరల్‌గా నియమితులయ్యారు. ఆయన ఇండియన్ నేవల్ అకాడమీ పూర్వ విద్యార్థి. రాకేష్ పాల్ జనవరి 1989లో ఇండియన్ కోస్ట్ గార్డ్‌లో చేరారు. ద్రోణాచార్య, ఇండియన్ నావల్ స్కూల్, కొచ్చి మరియు %ఖఖ%లోని ఎలక్ట్రో-ఆప్టిక్స్ ఫైర్ కంట్రోల్ సొల్యూషన్ కోర్సు నుంచి గన్నేరీ, వెపన్ సిస్టమ్స్‌లో వృత్తిపరమైన నైపుణ్యాన్ని పొందారు. రాకేశ్‌పాల్‌కు 34 ఏళ్ల అనుభవం ఉంది.




# యూపీఎస్సీకి బదులుగా ప్రత్యామ్నాయ నియామకాలా?

మొదటిపేజీ తరువాయి..

గాలికి వదిలేసింది. పైగా దీనిని మెరుగుపరిచే దిశగా అడుగులు వేయకుండా.. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ శాఖల్లో లేటరల్ ఎంట్రీ పద్ధతిన నియామకాలను చేపడుతూ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ



వర్గాల రిజర్వేషన్లను లాక్కుంటున్నారు. ఈ పద్ధతిని కేంద్రం పాటిస్తూ అణగారిన వర్గాల ప్రజలను ఆ పదవులకు దూరం చేస్తున్నది. సివిల్స్ పరీక్షలకు సిద్ధమైతున్న యువత హక్కులను కాజేస్తున్నారు. సామాజిక న్యాయాన్ని కేంద్రం కాలరాస్తున్నది. కీలకమైన ప్రభుత్వ పదవుల్లో చేరడం ద్వారా పలు కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు ఏం చేస్తారనే విషయానికి ప్రధాన ఉదాహరణ 'సెబీ'నే. ఈ విధంగా నియామకాలు చేపట్టడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.' అయితే, ప్రభుత్వ శాఖల్లో డైరెక్టర్లుగా, కార్యదర్శులుగా, సంయుక్త, ఉప కార్యదర్శులుగా ప్రైవేటు రంగంలో ఉండే ప్రతిభావంతులైన వారిని నియమించుకోవొచ్చంటూ కేంద్రం నిర్ణయం తీసుకున్నది. వాస్తవానికి ఈ నాలుగు పోస్టులకు సివిల్ సర్వీసెస్ అధికారులను లేదా గ్రూప్ ఏ అధికారులను నియమిస్తుంటారు. ఇందుకు విరుద్ధంగా కేంద్రం కాంట్రాక్టు పద్ధతిన నియామకాలను చేపడుతోంది. ఇదిలా ఉంటే.. 2018లో తొలిసారిగా యూపీఎస్సీ 10 మంది సంయుక్త కార్యదర్శుల నియామకం కోసం నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. యూపీఎస్సీలో లేటరల్ విధానంలో నియామకాలు చేయడంపై ఎస్పీ, బీఎస్పీ పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై భగ్గుమన్నాయి. ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేసేందుకు కేంద్రం ఈ విధంగా నియామకాలు చేపడుతుందంటూ మండిపడ్డారు. సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి మాట్లాడుతూ.. లేటరల్ స్కీమ్ ను తాము వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. దీని ద్వారా భవిష్యత్తులో యువత ఉన్నత స్థానాల్లోకి వెళ్లకుండా నిలువరించినట్టే అవుతుందన్నారు. ఈ విధంగా నియామకాలు చేపట్టడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. అదేవిధంగా ఈ విధానానికి వ్యతిరేకంగా అక్టోబర్ 2న పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామంటూ అఖిలేష్ యాదవ్ పేర్కొన్నారు. ఇటు ఇతర ప్రతిపక్ష పార్టీల నేతలు కూడా ఈ లేటరల్ రిక్రూట్ మెంట్ విధానంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వంపై మండిపడుతూ.. ఒక్కొక్కటిగా బీజేపీ ప్రభుత్వం తాము అనుకున్నదిగా నెమ్మదిగా ఇంప్లీమెంట్ చేస్తున్నది అన్నారు. చివరకు రిజర్వేషన్లను ఎత్తివేసినా ఆశ్చర్యపోనక్కర్లేదన్నారు.

## భూ అక్రమాలను సహించేది లేదు

మొదటిపేజీ తరువాయి..

విశాఖపట్నంలో వివాదాస్పద భూములు దసపల్లా, హైగ్రీవ, రామానాయుడు స్టూడియో, ఎర్రమట్టి దిబ్బలు, స్వరూపానంద భూములను పరిశీలించారు సిసోడియా. రాష్ట్రంలో ఫ్రీహోల్డ్ భూములు 13 లక్షల ఎకరాలు ఉంటే 25 వేల ఎకరాలను గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ చేశారు. విశాఖపట్నంలో దాదాపుగా 2600 ఎకరాల భూములకు ఫ్రీహోల్డ్ సర్టిఫికేట్ జారీ జరిగినట్టు గుర్తించారు. 606 ఎకరాలను 22%ూ% నుంచి తొలగించారు. 133 ఎకరాలు కొత్త వారి పేరు మీద రిజిస్ట్రేషన్ జరిగాయి. ఉమ్మడి విశాఖ జిల్లాలో నాలుగు మండలాల్లో భూదందా జరిగినట్టు గుర్తించారు సిసోడియా. ఫ్రీహోల్డ్ భూముల అగ్రిమెంట్లు జరిగి, రిజిస్ట్రేషన్ కోసం ఎదురుచూసే వారి సంఖ్య తెలియని స్థితి నెలకొంది. ఉత్తరాంధ్రలో అనాథరైజ్డ్ లేఅవుట్ చాలా ఎక్కువగా ఉన్నాయని, ఎర్రమటి దిబ్బలను కొంత వరకు లెవెల్ చేశారని, ఒకటి రెండు వాగులను కప్పేశారని గుర్తించారు. భూ అక్రమాలను సహించేది లేదని సిసోడియా పేర్కొన్నారు.విజయనగరం, విశాఖ జిల్లాల్లో ఫ్రీహోల్డ్ భూములపై కొన్ని లోపాలు గుర్తించారు సిసోడియా. 22%ూ%, ఫ్రీ హెూల్డ్ భూముల విషయంలో ఫిర్యాదుల ఆధారంగా ప్రభుత్వం విచారణకు సిద్ధమైంది. అవి ఎవరి పేరున రిజిస్టర్ అయ్యాయో గుర్తించగలం కానీ దాని వెనుక ఎవరు ఉన్నారనేది చెప్పలేమని సిసోడియా తెలుపుతున్నారు. దసపల్ల భూముల యాజమాన్య హక్కులపై వివాదం వుందని.. అందులోనే సర్క్యూట్ హౌస్, ఇతర ప్రభుత్వ నిర్మాణాలు వున్నాయన్నారు. 14 ఎకరాలు మాత్రం 22%ూ%లో పెట్టామని తెలిపారు సిసోడియా.దసపల్లా భూములపై న్యాయ పరిధిలో ఏ విధంగా ముందుకు వెళ్లాలని ప్రభుత్వం చూస్తోందని.. నగరంలో ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం డిజిటల్ మ్యాపింగ్ చెయ్యాలన్నారు సిసోడియా. రెవిన్యూ రికార్డులకు, మున్సిపల్ రికార్డులకు మధ్య వ్యత్యాసాలు కనిపిస్తున్నాయని.. వాటిని సరి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎర్రమట్టి కొండలు లేఅవుట్ స్టేటస్ కొనసాగించాలని సూచించినట్టు తెలిపారు. ఎర్రమట్టి దిబ్బలు రెండు వాగులను కప్పేశారని తెలిపారు. మొత్తంమీద విశాఖ ఉత్తరాంధ్రలో రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ %రా% సిసోడియా పర్యటనతో భూకబ్జాలకు పాల్పడ్డ ఆక్రమణదారుల్లో కేసుల భయం మొదలైంది.

## తిరుపతి అగ్ని ప్రమాదంపై అనుమానం

మొదటిపేజీ తరువాయి..

టీటీడీ భక్తుల హుండీ సొమ్మును అపవిత్రం చేశారని చింతా మోహన్ ఆరోపించారు. కానుకల రూపంలో భక్తులు సమర్పించిన నగదును ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతిలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. తిరుపతిలో జరుగుతున్న వరుస ఘటనలపై టీటీడీ ఈఓ విచారణ చేయాలని చింతా మోహన్ డిమాండ్ చేశారు. అంతకుముందు సీఎం చంద్రబాబుపై కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. చంద్రబాబు బహుబలి కాదని, బలహీన బలి అన్నారు. ఈ మేరకు చంద్రబాబు ఢిల్లీ పర్యటనపై విమర్శలు చేశారు, కేంద్రం సాయం కోసం ఢిల్లీకి పరుగులు తీయడం ఎందుకని ప్రశ్నించారు. కేంద్రమే చంద్రబాబు వద్దకు రావాలన్నారు. బీహార్ సీఎం కూడా ఇన్ని సార్లు ఢిల్లీ వెళ్లలేదని ఎద్దేవా చేశారు. మరోవైపు టీటీడీ పరిపాలన భవనంలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ మాట్లాడారు. ఈ అగ్ని ప్రమాద ఘనట విద్రోహ చర్య అన్నారు. టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ ఈఓ ధర్మారెడ్డిల హయాంలో జరిగిన రూ.1700 కోట్ల ఇంజినీరింగ్ పనుల కుంభకోణంపై విచారణ కీలక దశకు చేరుకుంది. అయితే ఈ సమయంలో పలువురు అధికారులకు నోటీసులిచ్చిన తరుణంలో ఈ అగ్ని ప్రమాదం జరగడంపై అనుమానాలకు తావిస్తోందన్నారు.

## ప్రముఖ గాయని పి సుశీలకు అస్వస్థత..

మొదటిపేజీ తరువాయి..

గురయ్యారు. చెన్నై కావేరి ఆస్పత్రి వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం సుశీల కడుపునొప్పితో భాదపడుతున్నారని, అయితే అది సాధారణ కడుపు నొప్పెనని, ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని, మరో రెండు రోజుల్లో డిశ్చార్జ్ చేస్తామని తెలిపాయి. సుశీల ఆరోగ్యం గురించి ఎవరు ఆందోళన చెందొద్దని ఆమె కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆమె త్వరగా కోలుకుని తిరిగి రావాలని, ఆరోగ్యంగా ఉండాలని ఆమె సన్నిహితులు, అభిమానులు ప్రార్థిస్తున్నారు. కాగా పి సుశీల పూర్తి పేరు పులపాక సుశీల. విజయనగరంలో 1935 నవంబరు 13న పి.ముకుందరావు, శేషావతారం దంపతులకు జన్మించారు. సుశీల 1950 నుండి 1990 వరకు దక్షిణ భారతదేశంలో నేపథ్య గాయకురాలిగా కీర్తిప్రతిష్టలు అందుకున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ, హిందీ, బెంగాలీ, ఒరియా, సంస్కృతం, తుళు, బడుగ, సింహళ భాషలలో 50 వేలకు పైగా గీతాలు పాడారు . ఆమె మాతృభాష తెలుగు అయినప్పటికీ కొద్దిగా హిందీ, కన్నడ భాషలలో మాట్లాడగలరు. తమిళ భాషను తెలుగు మాట్లాడినంత సరళంగా మాట్లాడగలరు. పి. సుశీల సంగీత ప్రపంచానికి అందించిన సేవలకు గాను భారత ప్రభుత్వం ఆమెను పద్మభూషణ్ అవార్డుతో సత్కరించింది. ఉత్తమ గాయనిగా ఐదు జాతీయ పురస్కారాలు అందుకున్నారు పి. సుశీల.



# తెలంగాణలోని మరో కొత్త ట్రైన్ మార్గం

### భద్రాచలం మీదుగా పాండురంగాపురం వరకు రైలు

## రైల్వేశాఖ కీలక నిర్ణయం

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నిత్యం అనేక రైళ్లు తిరుగుతున్నాయి. ఈ క్రమంలో ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ ఎప్పటికప్పుడు పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ముఖ్యంగా ఇటీవలి కాలంలో పలు ప్రాంతాల్లో ట్రాక్ మరమ్మతులు, రైల్వే స్టేషన్ల నిర్మాణం, కొత్త రైల్వే లైన్ల నిర్మాణాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. తాజాగా రైల్వే శాఖ ప్రయాణికులకు శుభవార్త అందించింది. తెలంగాణలో మరో కొత్త రైలు మార్గం త్వరలో అందుబాటులోకి రాబోతోందని రైల్వే శాఖ తెలిపింది. అయితే ఈ కొత్త రైలు మార్గం దక్షిణాది అయోధ్యగా పేరొందిన భద్రాద్రి మార్గం గుండా వెళ్లనుంది. ముఖ్యంగా ఒడిశాలోని మల్కన్‌గిరి నుంచి భద్రాచలం మీదుగా పాండురంగాపురం వరకు ఈ రైలు మార్గాన్ని నిర్మించనున్నారు.అయితే వచ్చే ఐదేళ్లలో అంటే 2029-30 నాటికి ఈ రైల్వే ప్రాజెక్టును పూర్తి చేయాలని రైల్వే శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. లేదంటే ఒక్క లెవెల్ క్రాసింగ్ కూడా లేకుండా ఈ రైలు రూట్ డిజైన్ చేశారు. కాగా, రైలు మార్గం మొత్తం పొడవు 200.60 కి.మీ. అయితే ఈ మార్గంలో ఏకకాలంలో 301 వంతెనలు నిర్మించనున్నారు. అంటే ప్రతి రెండు కిలోమీటర్లకు మూడు వంతెనలు నిర్మించనున్నారు. అలాగే, ఈ రైలు మార్గంలో మూడు భారీ వంతెనలు, 34 పెద్ద వంతెనలు, 264 చిన్న వంతెనలు, 41 %=ాదీ%లు మరియు 76 %=ఖదీ%లను నిర్మించనున్నారు. లేకుంటే మల్కన్‌గిరి నుంచి భద్రాచలం మీదుగా పాండురంగాపురం వరకు నిర్మించే ఈ కొత్త రైలు మార్గంలో 14 రైల్వే స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. అయితే వీటిని ఎక్కడ ఏర్పాటు చేస్తారో చెప్పలేదు. కాకపోతే త్వరలోనే ఈ విషయంపై క్లారిటీ రానుంది. అయితే భద్రాచలం వద్ద గోదావరి నదిపై భారీ వంతెన నిర్మించేందుకు డీపీఆర్ ఇప్పటికే సన్నాహాలు చేసింది.ఇందులో భాగంగా మల్కన్‌గిరి నుంచి భద్రాచలం వరకు మాత్రమే రైలు మార్గం నిర్మించేందుకు రైల్వే శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దేశవ్యాప్తంగా ఖనిజ సంపదను పెద్ద ఎత్తున రవాణా చేసేందుకు వీలుగా భద్రాచలానికి 20 కి.మీ. మీ దూరంలోని పాండురంగాపురం వరకు విస్తరించింది. కానీ ఈ పాండరంగాపురం డోర్నకల్-మణుగూరు మధ్య ఉంది. ఈ రైలు మార్గము ఖాజీపేట-విజయవాడ ప్రధాన రైలు మార్గము యొక్క బ్రాంచ్ లైన్. ఈ క్రమంలో ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌తో పాటు వివిధ ప్రాంతాల్లోని ఖనిజ సంపద, బొగ్గును భద్రాచలం, పాండురంగాపురం నుంచి వరంగల్ జిల్లా ఖాజీపేట మీదుగా ఇతర రాష్ట్రాలకు తరలించనున్నారు. అంతే కాకుండా విజయవాడ మీదుగా దక్షిణాది రాష్ట్రాలకు ఖనిజ సంపదను తరలించేందుకు ఈ రైలు మార్గం ఉపయోగపడనుంది. ఇక త్వరలోనే భద్రాచలం నుంచి పాండురంగాపురంకు ఈ ట్రైన్ మార్గాన్ని నిర్మించడం జరుగుతుంది. కాగా.. ఇక కొత్త ట్రైన్ మార్గం రాకతో కృష్ణపట్నం, మచిలీపట్నం పోర్టులతో పాటు రెండు తెలుగు రాష్ట్రాలు, అలాగే తమిళనాడు రవాణాకు ఈ రైలు మార్గం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

## అమాయక ప్రజల జీవితాలతో ఆటలెందుకు?

### రద్దీకి తగ్గట్టు బస్సులు పెంచేదెప్పుడు..?
### ప్రభుత్వంపై ఎక్స్ ద్వారా కేటీఆర్ ఫైర్

జగిత్యాల జిల్లా మోరపెల్లి మండలంలో 170 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు వెనుక టైర్లు ఓవర్ లోడ్ కారణంగా ఊడిపోయిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ ద్వారా స్పందించారు. 50 మంది వెళ్లాల్సిన బస్సులో 170 మంది ప్రయాణించడంతో టైర్లు ఊడిపోయాయని, నిజంగా ఆ బస్సులోని ప్రయాణికులు అదృష్టవంతులు కాబట్టి ఎలాంటి గాయాలు లేకుండా ప్రమాదం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు.అమాయక ప్రజల జీవితాలతో ప్రభుత్వం ఎందుకు ఆటలాడుతోందని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో బస్సుల సంఖ్య ఎప్పుడు పెంచుతారని నిలదీశారు. బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య పరిమితికి మించకుండా ఎలాంటి భద్రతా నిబంధనలు పాటిస్తున్నారని అడిగారు. ఓవర్‌లోడ్ కారణంగా ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్న డ్రైవర్‌లు, కండక్టర్‌లకు ఎలాంటి పరిహారం అందజేస్తున్నారని ప్రశ్నించారు.



Truth of News సూర్య http://www.suryavastavam.in వాస్తవం

# సంపాదకీయం

## అవినీతి ప్రజాస్వామ్యానికి పట్టినచీడ

దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా భారత స్వాతంత్ర్య ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మువన్నెల జెండా రెపరెపలాడింది. ఆకాశాన్ని ముద్దాడుతుందా అన్న రీతిలో త్రివర్ణ పతకాలు ఎగురవేశారు. ప్రజలంతా తమవంతుగా దేశభక్తిని చాటారు. నేతలు కూడా జెండాలు ఆవిష్కరించారు. ఊరూవాడా త్రివర్ణపతాకం ఎగిరింది. ప్రజలు ఉత్సాహంగా ఉత్సవాల్లో పాల్గొని ఐక్యతను చాటారు. మనమంతా ఒక్కటే అని చాటారు. ప్రజాస్వామ్యం వర్ధిల్లుతోంది... దినదిన ప్రవర్ధమానమవుతోంది... అని ప్రకటించుకోవడం కాదు..ప్రజలు ఏ మేరకు దానిని పొందగలుగుతున్నారన్నదే ముఖ్యం. ఇదే సందర్భంలో మనం మనదేశ పురోగతిపై మననం చేసు కోవాలి. నేతలంతా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఏటా స్వాతంత్ర్య ఉత్సవాలు ఘనంగా జరుపు కుంటున్నా..గంభీరమైన ఉపన్యాసాలు ఇస్తున్నా దేశం గురించి నేతలు ఆలోచిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. ఎందుకంటే నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్న చందంగా పరిస్థితి తాయరవుతోంది. ఇన్నేళ్లయినా సామాన్యుల బతుకులు బాగుపడడం లేదు. నాయకులు అభివృద్ధి చెందుతున్నారు. అధికారం అనుభవిస్తున్నారు. కానీ ప్రజల బతుకులు మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారయ్యింది. ఈ పరిస్థితి మారాలంటే నాయకుల్లో మార్పు రావాలి. వారి ఆలోచనా ధోరని మారాలి. తామంతా దేశ సేవకోసం అధికారం చేపడు తున్నామన్న ప్రతిజ్ఞ చేసుకోవాలి. ఎందుకంటే నెహ్రూ నుంచి నేటి వరకు మన స్వతంత్ర భారతావనిలో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి. ఇప్పటికీ ఎదురవుతూనే ఉన్నాయి. ప్రధానంగా ఉగ్రవాదం, నిరుద్యోగం, మాదకద్రవ్యాల వాడకం పెచ్చుమీరాయి. ఉగ్రవాదులు విదేశీ గడ్డపై నుంచి సవాళ్లు విసురుతున్నారు. దేశ విభజనతో ప్రత్యేక దేశంగా ఏర్పడ్డ పాకిస్తాన్ తన కుత్సిత బుద్దితే తన దేశంలో ఉగ్రవాద ఫ్యాక్టరీని పెట్టి సవాళ్లు విసరుతోంది. దీంతో ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. సరిహద్దుల రక్షణలో జవాన్లు అమరులవుతున్నారు. ఈ సవాళ్లను అధిగమించేలా ప్రజలను చైతన్యం చేసేలా పాలకులు సంకల్పం తీసుకోవాలి. ప్రధానంగా రాజకీయ అవినీతి ప్రజాస్వామ్యానికి పట్టిన చీడగా గుర్తించాలి. పాలకులు ప్రజాస్వామ్యాన్ని ప్రైవేట్ వ్యాపారంగా చూడరాదు. ప్రస్తుతం ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ కూడా ఒకటిగా ఉందన్న కితాబులతో ఉప్పొంగిపోకుండా క్షేత్రస్థాయి పరిశీలనలతో ప్రజల సమస్యలను పరిష్కరించే సత్తా చూపాల్సిన బాధ్యత పాలకులదే. అప్పుడే మన మనుగడకు అర్థం ఉంటుంది. మన దేశంలో స్టార్టప్ కంపెనీలు మంచి విజయం సాధిస్తున్నా.. యూనికార్న్ కంపెనీల సంఖ్య నానాటికీ పెరుగుతున్నా..ఉపాధి, ఉద్యోగ రంగాల్లో దారుణ పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఇది దేశాన్ని పట్టి పీడిస్తున్న అతిపెద్ద సమస్యగా చూడాలి. మన ఆర్థిక వ్యవస్థ బలపడడానికి స్టార్టప్ కంపెనీలు దోహద పడుతున్నాయని చెప్పుకుంటున్నా..ఉద్యోగ కల్పన మాత్రం కానరావడం లేదు. మనం సాధిస్తున్న అభివృద్ధి ఖచ్చితంగా పేదలకు చేరాలి. అప్పుడే మనం అభివృద్ధి సాధించినట్లు చెప్పుకోవాలి. దీర్ఘకాలంలో ఉపయోగపడేలా ఆర్థిక సంస్కరణలు చేపట్టాలి. విధాన నిర్ణయాలు అమలు చేయాలి. ఆర్థిక విజయం ప్రజల జీవితాలను సులభతరం చేసేలా ఉండాలి. దేశాన్ని,రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే నేతల్లో చిత్తశుద్ది కావాలి. నాయకుల్లో పరివర్తన రావాలి. గంభీరమైన ఉపన్యాసాలు కాకుండా చిత్తశుద్దితో పనిచేసే సంకల్పం కావాలి. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చగలిగేలా పనిచేస్తామన్న సంకల్పం రావాలి. ఇడి కేసులంటే వేధింపులుగా చూపుతూ తమ డొల్లతనాన్ని చాటుకుంటున్నారు. విచారణలను రాజకీయ కక్షలుగా చూపుతున్నారు. నీతులు వల్లించే నేతలంతా అవినీతికి కొమ్ముకాస్తున్నారు. ఆకలి, దరిద్రం, మందుల కొరత, ఆహార ధాన్యాల ధరలు, ప్రజలను పట్టిపీడిస్తున్నా..పట్టించుకోకుండా ధనార్జనే ధ్యేయంగా రాజకీయాలు నడుపుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలోని అసలైన శక్తిసామర్థ్యాలను గుర్తించడంలో ప్రపంచానికి భారత్ తోడ్పాటును అందించి సత్తా చాటుతున్న వేళ దేశంలో ఉన్న సమస్యలను గుర్తించాలి. అణగారిన వర్గాలు, పేదలు, అవసరాల్లో ఉన్నవారి పట్ల దయార్ధ్ర హృదయంతో ముందుకు సాగాల్సి ఉంది. ఈ దేశ సంపద ఏ కొందరిదో కాకుండా..అందరిదీ అన్న సంకల్పం చాటాలి. ఆర్థిక సంస్కరణలతోపాటు వినూత్న ప్రజా సంక్షేమ పథకాలతో దేశం ముందడుగు వేస్తోందని చెప్పుకుంటున్న పాలకుల అవి ఏ మేరకు ప్రజలకు మేలు చేస్తున్నాయో విశ్లేషంచుకోవాల్సి ఉంది. సమున్నతంగా ఎదుగుతున్న నూతన భారత్‌ను ప్రపంచం కీర్తిస్తోంది. దీనిని కాదనలేం. కానీ ఇదే సందర్భంలో దేశాన్ని పట్టి పీడుస్తున్న అనేకానేక సమస్యలపై పోరాటంలో పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. పేదరికం, నిరక్షరాస్యత తాండవిస్తున్నది. దేశ భద్రత, ప్రగతి, సౌభాగ్యం కోసం ప్రజలు సర్వశక్తులూ ధారపోస్తున్నారు. అయితే ప్రాంతీయ అసమానతలను తగ్గించడంతోపాటు సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పాలకులు తీసుకుంటున్న చర్యలు అంతగా ప్రతిఫలించడం లేదు. పెరిగిన ధరలు సామాన్యులను, మధ్యతరగతి ప్రజలను సొంతింటి కలకు దూరం చేస్తోంది.మనం స్వేచ్ఛగా జీవించేందుకు ఎంతోమంది మహనీయులు ఎన్నో త్యాగాలు చేశారు. వారిని స్మరించుకోవాల్సిన సందర్భం ఇది. వారి త్యాగాలను కేవలం కొందరే అనుభవిం చడం అభివృద్ధి కాదు. ముఖ్యంగా మహిళలు ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నా..వారికి రక్షణ లేకుండా పోయింది. నిర్భయంగా వారు బజారులో తిరిగే పరిస్థితి లేదు. ఈ సమస్యలను ఆకళింపు చేసుకుని విధానాలు రూపొందించి చిత్తశుద్దితో అమలు చేస్తూ పోతేనే మనం సమగ్రాభివృద్ది సాధించగలం. మన భారత ప్రజాస్వామ్యం పరిఢవిల్లగలదు. అందుకు నేతలు గుండెలమీద చేయివేసుకుని ఆలోచన చేయాలి.

## దేశాన్ని రక్షించడానికి సోదరులంతా రక్షగా ఉండాలి

మన భూమి.. మన సంస్కృతిని ఎప్పుడు మర్చిపోవద్దు

మనమంతా ఒక్కటే.. మనమంతా సమానమే..

మన సంస్కృతులన్నీ ఒక్కటే: గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

ఉప్పల్ శిల్పారామంలో రాఖీ పండుగ వేడుకల్లో పాల్గొన్న గవర్నర్

ఉప్పల్ శిల్పారామంలో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. అయితే.. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ.. మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ.. నన్ను రక్షించు అని చెబుతూ సోదరుడికి రాఖీ కడుతుంది సోదరి అని, దేశాన్ని రక్షించడానికి సోదరులంతా రక్షగా ఉండాలన్నారు. పది రోజుల యుద్ధంలో రావణుడిని రాముడు చంపేశాడని, లంకలోకి లక్ష్మణుడు వెళ్లినప్పుడు మన భూమి కంటే లంకా బాగుంది అంటే.. మన భూమి మనకు అమ్మ లాంటిది అని రాముడు చెప్పాడని ఆయన గుర్తు చేశారు. మన భూమి.. మన సంస్కృతిని ఎప్పుడు మర్చిపోవద్దని, మనమంతా ఒక్కటే.. మనమంతా సమానమే.. మన సంస్కృతులన్నీ ఒక్కటే అని ఆయన వ్యాఖ్యానించారు. మన సోదరినే కాదు సమాజాన్ని రక్షిస్తాం అని ప్రతిజ్ఞ చేద్దామన్నారు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ. అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. భాషలు.. ప్రాంతాలు వేరైనా మనమంతా భారతీయులమని, పరాయి మనిషి ఆపదలో ఉంటే ఆదుకునేది భారత్ అని ఆయన వ్యాఖ్యానించారు. దేశానికి రక్షణ ఉన్నప్పుడే మనమంతా ప్రశాంతంగా ఉంటామన్నారు ఈటల రాజేందర్.





# 40శాతం మందికే రుణమాఫీ చేశారు

### రాహుల్, ఖర్గేకి కేటీఆర్ లేఖ..

తెలంగాణలో రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసంపై రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ రాశారు. రాష్ట్రంలో రుణమాఫీ అందని లక్షలాది మంది రైతుల తరపున ఈ లేఖ రాస్తున్నానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన అబద్ధాలు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలకు మధ్య ఉన్న స్పష్టమైన తేడాను ఆ లేఖలో పొందుపరిచారు. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట రైతులకు రెండు లక్షల రుణమాఫీ హామీ ఇచ్చారు.. కానీ ఈ ప్రభుత్వం అనేక షరతులు పెట్టి 40 శాతం మందికి మాత్రమే రుణమాఫీ చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. 40 వేల కోట్ల రూపాయల రుణమాఫీ అని చెప్పి కేవలం 17 వేల కోట్ల రుణమాఫీతో రైతులను నట్టేట ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని రైతులందరికీ రుణమాఫీ చేయాలని తన లేఖలో డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా రోడ్లపై ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. రైతులందరికీ రుణమాఫీ చేయకుంటే వారి తరఫున కాంగ్రెస్ పార్టీపై పోరాడతామని ఆ లేఖ ద్వారా హెచ్చరించారు. గౌరవనీయులైన రాహుల్ గాంధీ గారు, మల్లికార్జున ఖర్గే గారికి %మీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ నిర్వాకం వలన దగా పడిన లక్షలాది మంది తెలంగాణ రైతుల తరఫున మీకు ఈ లేఖ రాస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైఫల్యాలతో ముఖ్యంగా ప్రభుత్వం ఘనంగా చెప్పుకుంటున్న రైతు రుణమాఫీ మోసం వలన లక్షలాదిమంది రైతులు తీవ్రమైన ఆవేదనలో ఉన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట మీరు విడుదల చేసిన హామీలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ అనేది అత్యంత కీలకమైన అంశం అనే విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. అబద్ధాలు, అభూతకల్పనలతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైతులను నిలువునా మోసం చేస్తున్నారు. అధికారంలోకి రాగానే డిసెంబర్ 9న ఏకకాలంలో రెండులక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టిన సీఎం రేవంత్.. మూడు విడతలుగా మోసంచేస్తూ.. ఎనిమిది నెలలుగా ఊరించి ఊరించి చివరికి రైతులను ఉసూరుమనిపించారు. కనీసం 40 శాతం కూడా రుణమాఫీ పూర్తిచేయకుండానే వందశాతం రుణమాఫీ పూర్తయిపోయిందని ప్రకటించడం వందకు వందశాతం అబద్ధం. అందుకే తెలంగాణలో రుణమాఫీ పేరిట జరిగిన నయవంచనకు సంబంధించిన లెక్కలు మీకు తెలుసో లేదో అనే ఉద్దేశంతో సీఎం చెప్పిన అబద్ధాలు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలకు మధ్య ఉన్న స్పష్టమైన తేడాను ఈ లేఖలో పొందుపరుస్తున్నాను. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు లక్షరూపాయల రుణమాఫీ చేస్తేనే 17 వేల కోట్లు ఖర్చయింది. ఏకంగా 36 లక్షల మంది రైతులు రుణవిముక్తులై లబ్ధి చేకూరింది. కాంగ్రెస్ చెబుతున్నట్టు రెండు లక్షల రుణమాఫీ పూర్తయితే.. లబ్దిదారుల సంఖ్యతోపాటు రుణమాఫీ మొత్తం పెరగాలి, దాదాపు రెట్టింపు కావాలి. కానీ కేవలం 17,900 కోట్లతో రెండు లక్షల రుణమాఫీని పూర్తిచేశామనడం ముఖ్యమంత్రి డొల్లవాదనకు నిదర్శనం. 47 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి 22 లక్షల మందికి తూతూమంత్రంగా చేయడం.. కాంగ్రెస్ సర్కారు అసమర్థతకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తోంది. అసలు లక్ష రూపాయల రుణమాఫీ కన్నా.. రెండు లక్షల రుణమాఫీ లబ్దిదారుల సంఖ్య 14 లక్షలు తగ్గడం రైతు రుణమాఫీ ఏ మేరకు విఫలమైందో అద్దం పడుతుంది. రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ లెక్క ప్రకారం రెండు లక్షల రుణమాఫీకి 49,500 కోట్లు అంచనా వేశారు. ముఖ్యమంత్రే స్వయంగా రుణమాఫీకి 40వేల కోట్ల వరకు అవుతుందని తొలుత చెప్పుకొచ్చారు. కడుపు కట్టుకుంటే.. ఇది పెద్ద విషయం కాదని ఇంటర్వ్యూల్లో గొప్పలు చెప్పారు. చివరికి రాష్ట్ర కేబినెట్ సమావేశం వరకు వచ్చే సరికి 31 వేలకు దీన్ని కుదించారు. కనీసం అంతమేరకైనా చేశారా అంటే అదీ లేదు. రాష్ట్ర బడ్జెట్ లో మరింత కోత పెట్టి 26 వేల కోట్లు మాత్రమే కేటాయించారు. తీరా మూడు విడతల రుణమాఫీ తతంగాన్ని రూ.17,933 కోట్లతో మమ అనిపించారు. 49,500 కోట్ల రూపాయల రెండు లక్షల రుణమాఫీ కాస్తా.. మూడు విడతల్లో దాదాపు మూడింతలు తగ్గి 17,933 చేరింది. 40 శాతం కూడా రుణమాఫీ చేయకుండా.. లక్షలాది మంది రైతులను నట్టేట ముంచి ప్రక్రియ పూర్తయిందని సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేయడంతో.. యావత్ తెలంగాణ ఇవాళ రైతుల ఆందోళనలతో అట్టుడుకుతోంది.ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ లో రుణమాఫీ కాని అన్నదాతలు రోడ్డెక్కారు. మంచిర్యాలలో రుణమాఫీ కాలేదని మనస్థాపం చెంది ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేశాడు. అటు కరీంనగర్ రాజీవ్ రహదారిపై అన్నదాతలు రాస్తారోకో నిర్వహించి సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. మొలంగూరులోని ఇండియన్ బ్యాంకు ఎదుట రైతులు బైఠాయించి నిరసన చేపట్టారు. వనపర్తిలో రైతువేదిక సాక్షిగా రుణమాఫీ కాని రైతులు అబద్ధాల ముఖ్యమంత్రికి పాలించే హక్కు లేదని నిలదీశారు. ఇటు జగిత్యాలలో రుణమాఫీ కాలేదని కెనెరా బ్యాంకు ముందు పెద్దఎత్తున ధర్నాకు దిగారు. ఇలా ఒకటా రెండు%ా% రుణమాఫీ కాని అన్నదాతల ఆందోళనలతో యావత్ తెలంగాణ అట్టుడుకుతోంది. దేవుడి మీద ఓట్లు పెట్టి మరీ మోసం చేసిన ముఖ్యమంత్రి తీరుపై రైతులోకం ఆగ్రహంతో ఊగిపోతోంది.ఇప్పటికే అనేక జిల్లాల్లో అప్పుల భారం భరించలేక ఎంతోమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అడ్డగోలు ఆంక్షలు..అర్థంలేని షరతులతో ఒక ప్రహసనంగా మార్చిన రుణమాఫీని రైతులందరికీ పూర్తిచేయాలి. రైతు రుణమాఫీకి సంబంధించి మా పార్టీ ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్ కి కేవలం వారం రోజుల వ్యవధిలోనే 1,20,000 కు పైగా ఫిర్యాదులు వచ్చాయి. కాంగ్రెస్ అధిష్టానానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. రైతులను నిలువునా మోసం మోసం చేసిన ఈ రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు తన వైఖరి మార్చుకొని రాష్ట్రంలోని అన్నదాతలందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని రాష్ట్రంలోని అన్నదాతల పక్షాన డిమాండ్ చేస్తున్నాం. అప్పటివరకు తెలంగాణ రైతాంగం పక్షాన పోరాటం చేస్తామని తెలియజేస్తున్నానని అన్నారు.

## రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్టు పేరు మారుస్తాం

**సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం తొలగించొద్దు**

**రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయొద్దు**

**అధికారంలోకి తెలంగాణ తల్లి విగ్రహాన్ని పునఃప్రతిష్టిస్తాం**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్**

సచివాలయంలో తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టొద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. తాము అధికారంలోకి రాగానే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించి తెలంగాణ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అయితే, గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని నిర్ణయించామన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టేందుకు ప్రయత్నిస్తున్నదన్నారు. తాము పదేళ్లపాటు అధికారంలో ఉన్నా కూడా రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్టు పేరును మార్చలేదన్నారు. కానీ, వచ్చే ఎన్నికల్లో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రాజీవ్ గాంధీ పేరును తీసేసి పీవీ నరసింహారావు లేదా ప్రొఫేసర్ జయశంకర్ అని పేరు మారుస్తామన్నారు. అయితే, ప్రస్తుతం కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలకు దారి తీశాయి.

# అందరికీ రుణమాఫీ..

### రుణమాఫీ కానివారు ఆందోళన చెందవద్దు

### సాంకేతిక లోపాలతో కొందరు రైతులకు రుణమాఫీ కాలేదు

### మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి

తమ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, వారి రుణాలను మాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రుణమాఫీని మూడు దశల్లో చేపట్టింది. అయితే, కొన్ని సాంకేతిక లోపాల కారణంగా కొందరు రైతులకు ఈ లబ్ధి చేకూరలేదు. తమ రుణాలు మాఫీ కాలేవని వారు ఆందోళనలో పడ్డారు.

ఈ విషయంపై ప్రతిపక్షాలు కూడా గళం పెంచాయి. సాంకేతిక లోపాలతో కొందరు రైతులకు రుణమాఫీ కాలేదన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీంతో వెంటనే ఆ సమస్యలను పరిష్కరించి వారికి కూడా రుణమాఫీ చేయాలనే నిర్ణయం తీసుకుంది. ప్రతిపక్షాల మాయ మాటల్లో చిక్కుకోవద్దని, తమ ప్రభుత్వం రుణమాఫీకి కట్టుబడి ఉన్నదని, అర్హులైనవారందరికీ రుణమాఫీ చేస్తామని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల రైతులతో ఆయన ఓ ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఈ విషయంపై స్పష్టత ఇచ్చారు. ఇంకా రుణమాఫీ కాని రైతులు ఎవరైనా ఉంటే.. వారు ఆందోళన చెందవద్దని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ తమ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని, ఇచ్చిన మాటకు నిజాయితీగా కట్టుబడి ఉన్నదని వివరించారు. రుణమాఫీ కాని రైతులు ఏఈవోలను కలవాలని సూచనలు చేశారు. ఇందుకోసం రైతు వేదికల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. రూ. 2 లక్షల వరకు ఉన్న రుణాలను తాము మాఫీ చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. వడ్డీలతో రూ. 2 లక్షల పరిమితి దాటితే.. ఆ ఎక్కువ ఉన్న మొత్తాన్ని రైతులు కడితే.. వెంటనే తాము రూ. 2 లక్షల రుణాన్ని మాఫీ చేస్తామని తెలిపారు. రైతులు ఎవరూ ఆందోళన చెందొద్దని, అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. ఈ విషయంపై సోషల్ మీడియా సోల్జర్స్ అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కూడా రుణమాఫీ కాని రైతులు ఏఈవోలను కలవాలని, ఆధార్ కార్డు నెంబర్ చెబితే సంబంధిత లోన్ వివరాలను అధికారులు తెలియజేస్తారని చెప్పారు. కొందరి రైతుల వివరాలు తప్పుగా నమోదయ్యాయని, అందుకే మాఫీ కాలేదని, అలాంటి తప్పులను ప్రస్తుతం సవరించుకోవచ్చని వివరించారు. ,ఆధార్ కార్డు నరెంబర్లు తప్పు ఉన్నా.. పాస్ బుక్‌లో పేర్లు తప్పుగా నమోదైనా మాఫీ కాదని, కాబట్టి, ఇలాంటి సమస్యలను సరి చేసుకుంటే వారికి మాఫీ వర్తింపజేస్తామని తెలిపారు. రేషన్ కార్డు లేనోళ్లు వ్యవసాయ అధికారులను సంప్రదిస్తే.. వాళ్లే నేరుగా రైతు ఇంటికి వచ్చి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు వివరాలు తీసుకుని లోన్ మాఫీ చేస్తారని వివరించారు.

## తెలంగాణా నుంచి రాజ్యసభకు పోటీ

### నేడు సింఘ్వి నామినేషన్..

సూర్యవాస్తవం, హైదరాబాద్,ప్రతినిధి:-

తెలంగాణ నుండి రాజ్యసభకు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి పోటీ చేయనున్నారు. తెలంగాణనుంచి ఆయన అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం ఇటీవల ఖరారు చేసింది. రాజ్యసభ సభ్యునిగా సింఘ్వి సోమవారం హైదరాబాద్ లో నామి నేషన్ దాఖలు చేయనున్నారు. అందునిమిత్తం ఇక్కడ కు వచ్చిన ఆయన రాజ్యసభ పదవికి తెలంగాణ నుంచి పోటీ చేయడం తనకు సంతోషంగా ఉందని సింఘ్వి చెప్పారు.

తన నామినేషన్ కు తెలంగాణ నాయకుల నుండి మంచి మద్దతు ఉందన్నారు. తెలంగాణ విభజన అంశాలపై రాజ్యసభలో మాట్లాడుతాని తెలిపారు. తెలంగాణలో రేవంత్‌రెడ్డి పాలన బాగుందని సింఘ్వీ కితాబిచ్చారు. గత పార్లమెంట్ లోను ఆయన సభ్యునిగా కొనసాగారు. 2006 నుంచి ఆయన ఎంపీగా వివిధ రాష్ట్రాల నుంచి ఎన్నికవుతున్నారు. కాంగ్రెస్ లీగల్ విభాగం అధ్యక్షునిగా కొనసాగుతున్న ఆయన మంచి వక్త. కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల పై.. ఆయన మీడియా ఎదుట సమర్థ వాదన వినిపిస్తుంటారు.

## రీజనల్ కో ఆర్డినేటర్ల వ్యవస్థ రద్దుకు వైసీపీ యోచన

సూర్యవాస్తవం, ప్రతినిధి:-

వైసీపీలో సంచలన నిర్ణయాల దిశగా అధినేత వైఎస్ జగన్ అడుగులు వేస్తున్నారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అంటే జవాబు అవును అనే



వస్తోంది. అయితే వైసీపీలో రీజనల్ కో ఆర్డినేటర్ల వ్యవస్థను రద్దు చేసేందుకు జగన్ ఉపక్రమించారని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. పార్టీ వర్గాలలో జరుగుతున్న ప్రచారం బట్టి చూస్తే కనుక ఇక మీదట వైసీపీలో ఈ వ్యవస్థ అన్నది కనిపించదని అంటున్నారు. నిజానికి టీడీపీలో కానీ మరే పార్టీలో కానీ ఇలాంటి వ్యవస్థ ఏదీ కనిపించదు. వైసీపీకి ఈ విధానం ద్వారా లాభాల కంటే నష్టమే ఎక్కువ జరిగిందని, గత ఇన్నికల్లో ఈ ప్రభావం బాగా కనిపించిందనే అభిప్రాయం ఆ పార్టీ అధిష్టానం లో నెలకొంది. ఈ విధానం పార్టీ కి మేలు చేయక పోగా మరింత నష్ట పర్చిందని.. అందుకు గాను దాన్ని రద్దు పర్చి పార్టీకి పటిష్ఠ పర్చడమే మంచిదని అధిష్ఠానం భావిస్తోంది..

## 2014 పునర్విభజన చట్టం అమలెక్కడ?

- పదేళ్లపాటు కేంద్రం అమలు చేయలేదు
- చట్టసభల్లో, సుప్రీంకోర్టులో బలంగా వాదన వినిపించాలి
- అభిషేక్ సింఘ్వీని తెలంగాణ నుంచి రాజ్యసభకు పంపాలి
- చట్టసభల్లో న్యాయస్థానాల్లో గట్టిగా వాదిస్తారు
- సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- సీఎం అధ్యక్షతన కాంగ్రెస్ సీఎల్పీ సమావేశం
- సీఎల్పీ సమావేశానికి హాజరైన భిషేక్ మను సింఘ్వీ
- నేడు నామినేషన్ దాఖలు చేయనున్న సింఘ్వీ

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ సీఎల్పీ సమావేశం జరిగింది. అయితే.. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీని ప్రతిపాదించిన వెంటనే ఆమోదించినందుకు అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర




పునర్విభజన చట్టం అమలులో అనేక రాజ్యాంగ, న్యాయపరమైన చిక్కులు, అవాంతరాలు ఉత్పన్నమయ్యాయన్నారు. 2014 పునర్విభజన చట్టాన్ని పదేళ్లపాటు కేంద్రం అమలు చేయలేదని, పునర్విభజన చట్టంలోని అంశాలను చట్టసభలతోపాటు సుప్రీంకోర్టులో బలంగా వాదన వినిపించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అందుకే రాజ్యాంగ, న్యాయ కోవిదుడు అభిషేక్ మను సింఘ్వీని తెలంగాణ నుంచి రాజ్యసభకు పంపాలని అధిష్టానాన్ని కోరామని ఆయన తెలిపారు. అపరిష్కృతమైన సమస్యల పరిష్కారం కోసం చట్టసభల్లో న్యాయస్థానాల్లో అభిషేక్ మను సింఘ్వీ గట్టిగా వాదిస్తారని, మాజీ ఎంపీ కేకే పెద్దమనసుతో క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ కార్యకర్తగా వ్యవహరించారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ నియోజక వర్గాల్లోనూ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తక్కువ ఓట్లు వచ్చాయని అన్నారు. తాము ప్రచారం చేయకపోయినా 2018లో కాంగ్రెస్ పార్టీకి సీట్లు వచ్చాయని, బీఆర్ఎస్ పార్టీకీ ఇప్పుడు ఒక్కటీ రాలేదని చెప్పారు. కాగా, నేడు ఉదయం 11 గంటలకు కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీ నామినేషన్ దాఖలు చేయనున్నారు.

# 25 పబ్‌లపై పోలీసులు దాడులు

### డ్రగ్స్ డిటెక్టివ్ కిట్‌లతో నమూనాలు సేకరణ

హైదరాబాద్‌లోని పబ్‌లపై పోలీసులు దాడులు చేశారు. శనివారం రాత్రి 25 పబ్బుల్లో ఎక్సైజ్, నార్కోటిక్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. పబ్‌లోని వారికి డ్రగ్స్ డిటెక్టివ్ కిట్‌లతో నమూనాలు సేకరించారు. మొత్తం 50 మందికి పైగా పాజిటివ్‌గా నిర్ధారణ అయిందని సమాచారం. వారిని విచారించేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. పబ్ లపై కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే హైదరాబాద్‌లో డ్రగ్స్ సంస్కృతి పెరుగుతోంది. ప్రధానంగా పబ్బుల్లో యువత, యువకులు డ్రగ్స్ సేవిస్తున్నారు. ఇటీవల పోలీసులు జరిపిన తనిఖీల్లో సినీ, రాజకీయ ప్రముఖులు కూడా డ్రగ్స్ వాడుతున్నట్లు వెలుగులోకి వచ్చింది. దీంతో డ్రగ్స్‌ను కట్టడి చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. పలువురిని అరెస్ట్ చేసినా హైదరాబాద్ కు డ్రగ్స్ సరఫరా ఆగడం లేదు. నగరంలో మాత్రం విచ్చలవిడిగా డగ్స్ లభ్యమవుతోంది. దీంతో యువత డ్రగ్స్‌కు బానిసలవుతున్నారు. డ్రగ్స్ తాగి అఘాయిత్యాలకు పాల్పడిన ఘటనలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం డ్రగ్స్, గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు హైదరాబాద్ పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే దాడులు నిర్వహిస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో 25 పబ్‌లను తనిఖీ చేశారు. మరిన్ని దాడులకు సిద్ధమవుతున్నారు.

## వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించండి - ఏఐవైఎఫ్ డిమాండ్

పత్తికొండ (సూర్య వాస్తవం ):
వాలంటీర్లకు న్యాయం చేసి అందరికీ ఉద్యోగ భద్రత కలిగించాలని ఏ .ఐ .వై .ఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కే హనుమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వాలంటరీ పట్టణ నాయకులు నవీన్ మాట్లాడుతూ.... వాలంటీర్లకి న్యాయం చేయాలని పదివేల జీతం



ఇస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని తక్షణమే ఎంప్లాయిమెంట్ చేయాలని కోరారు .28వ తేదీ జరగబోయే మంత్రివర్గ సమావేశంలో వాలంటీర్లకు న్యాయం చేసే విధంగా చూడాలన్నారు. గత రెండు, మూడు ఏళ్ల నుంచి జీతభత్యాలు నిలిచిపోయి కుటుంబ పోషణ భారం అయింది అన్నారు. అందుకని తక్షణమే వీధుల్లో నిర్వహిస్తున్న వాలంటీర్లకు వారి జీతాలు విడుదల చేసి వాలంటీర్లను విధులకు హాజరయ్యేలా చూడాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు పెద్దయ్య, విజయ్, వాలంటరీ నాయకులు చిట్టిబాబు ,రవి ,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు పేకాట రాయుళ్ళు అరెస్ట్

- 6200 నగదు స్వాధీనం

దువ్వూరు, సూర్య వాస్తవం :
ముగ్గురు పేకాట రాయళ్లు అరెస్ట్, వీరి వద్ద నుంచి 6200 నగదు స్వాధీనం. మండల పరిధిలోని చిన్న సింగన పల్లె గ్రామ సమీపంలో కంపచెట్లల్లో పేకాట ఆడుతుండగా ముగ్గురిని



పట్టుకొని వీరి వద్ద నుంచి 6200 నగదు, 52 పేకాట ముక్కలు స్వాధీనం చేసుకుని, వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ వినోద్ కుమార్ తెలిపారు.

## కడప సబ్ రిజిస్ట్రార్ శ్యామలా దేవి సస్పెన్షన్

కడప,సూర్య వాస్తవం :
కడప సబ్ రిజిస్ట్రార్ కే.శ్యామలా దేవిని సస్పెండ్ చేస్తూ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ రిజిస్ట్రేషన్



అండ్ స్టాంప్ పీజీఎస్ కళ్యాణి శనివారం ఉత్తర్వులు విడుదల చేశారు. కొన్ని ఆరోపణల మేరకు శ్యామలా దేవిని కర్నూలు రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి బదిలీ చేశారు. అయితే ఆమె ఇంత వరకూ బదిలీ అయిన స్థానంలో విధుల్లో చేరలేదు. విధుల పట్ల నిర్లక్ష్యం కారణంగా ఆమెను సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

## పందివాని పెంటలో మహిళ అనుమానస్పద మృతి

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :
కురబలకోట మండలంలో మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం తీవ్ర కలకలం రేపుతోంది. అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లె నియోజకవర్గం లోని కురబలకోట మండలం, పందివాని పెంటకు చెందిన లేట్ ఆమూరి గోపాలు భార్య రాజమ్మ(57) అనుమాన స్పష్టితిలో మృతిచెంది కుళ్ళి పోయి దుర్వాసన రావడాన్ని ఆదివారం గ్రామస్తులు గుర్తించారు. వెంటనే సంఘటనపై ముదిపేడు ఎస్సై దిలీప్ కుమార్ కు సమాచారం అందించారు. ఎస్ఐ వెంటనే మండలం లోని పిచ్చులవాండ్లపల్లె గ్రామం, పందివానిపెంటకు చేరుకొని ఆమూరి రాజమ్మ(55) మృతదేహాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. అనంతరం జరిగిన ఘటనపై





గ్రామస్తులను విచారించగా, రాజమ్మకు భర్త చనిపోవడంతో ఆమె నలుగురు పిల్లలు పెళ్లిళ్ళు చేసుకుని కువైట్ బెంగళూరు హైదరాబాద్ మదనపల్లి పట్టణాల్లో స్థిరపడడంతో ఇంట్లోనే ఒంటరిగా ఉంటోందని తెలుసుకున్నారు. అయితే రాజమ్మను రెండు రోజుల క్రితం బంగారు నగల కోసం ఎవరైనా కొట్టి చంపారా.. లేక మరేదైనా కారణం ఉండవచ్చా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు మృతదేహం ఉన్న ఇంటి తలుపులు, గేట్లు తెరిచే ఉండడం, ఆమె శరీరంపై ఉన్న బంగారు ఆభరణాలు లేకుండా పోవడంతో పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు సైతం జోరుగా చర్చించు కుంటున్నారు.. రాజమతి హత్య లేక ఆత్మహత్య అన్నది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. చనిపోయిన రాజమ్మ మృతదేహం కుళ్ళిన స్థితిలో ఉండడంతో స్థానిక వైద్యులతో స్పాట్ పీఎం చేయనున్నట్లు సమాచారం..

## 'నేటి యువతకు స్ఫూర్తి 'నాగిరెడ్డి రచనలు : కే.బాబు రెడ్డి, సినీ నిర్మాత

మైదుకూరు సూర్య వాస్తవం
ఎంసీ నాగిరెడ్డి రచించిన 'శతక మధురిమలు', 'బంధాలు- బాధ్యతలు 'పుస్తకాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని ప్రముఖ సినీ నిర్మాత కే బాబు రెడ్డి అన్నారు.కడప సర్వేపల్లి రాధాకృష్ణ నగర్ లో ఉన్న రామకృష్ణ వానప్రస్తాశ్రమంలో ఆదివారం ఉదయం 'శతక మధురిమలు', 'బంధాలు -బాధ్యతలు 'రెండు పుస్తకాలను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా,ఆవిష్కర్త గా విచ్చేసిన కే బాబు రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజం పట్ల,గురువుల పట్ల,తల్లిదండ్రుల పట్ల యువతకు ఉండవలసిన బాధ్యతలు రచయిత గుర్తు చేశారని అన్నారు. సభాధ్యక్షులుగా ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ బిడ్డలకు మర్యాద, గౌరవం, ఓర్పు, సహనం,దాతృత్వం,దైవభక్తి, దేశభక్తి మొదలైన గుణాలు చిన్నప్పటినుండి అలవాటు చేయాలని రచయిత చెప్పడం శుభ పరిణామం అన్నారు. డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి 'శతక మధురిమలు'





పరిచయం చేస్తూ వేమన,సుమతి, కుమార, భాస్కర, నరసింహా శతకాల్లోని ముఖ్యమైన పద్యాలను ఏర్చి కూర్చి వాటికి వ్యాఖ్యానం రాసి విద్యార్థులకు అందివ్వడం సంతోషమన్నారు. డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి 'బంధాలు -బాధ్యతలు' పరిచయం చేస్తూ తల్లిదండ్రుల సమయస్ఫూర్తి, ప్రేమలు, పెళ్లిళు ,, ఉద్యోగ నిర్వహణ మొదలైన అంశాలను రచయిత చక్కగా వివరించారు. ఆత్మీయ అతిథులు జి సుబ్బిరెడ్డి,బి శివరామిరెడ్డి మాట్లాడుతూ ఒక విశ్రాంతి ఉపాధ్యాయుడు తన వంతు బాధ్యతగా నేటి



సమాజానికి అవసరమయ్యే విధంగా రచనలు చేశారన్నారు. కెవి రమణారెడ్డి, రామలింగం, పాపిరెడ్డి రచయిత కృషిని కొనియాడారు. డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి సభ నిర్వహణ చేశారు. కార్యక్రమంలో రచయిత నాగిరెడ్డి లక్ష్మీనరసమ్మ దంపతులను సాహితీ మిత్రులు, ఆత్మీయులు, బంధువులు ఘనంగా సన్మానించారు.

## వీడిన హెూసూరు శ్రీనివాసులు హత్య కేసు మిస్టరీ ...

-ఆరుగురు ముద్దాయిలు అరెస్టు...

## డి.ఎస్.పి కృష్ణ ఆచారి ప్రెస్ మీట్

పత్తికొండ టౌన్, (సూర్య వాస్తవం):
టీడీపీ నేత శ్రీనివాసరావు హత్య కేసులో మిస్టరీ వీడింది. కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం హెూసూరులో రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్, టీడీపీ నేత నర్సింహులుతో శ్రీనివాసరావుకు



కొంతకాలంగా విభేదాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.రాజకీయ పట్టు కోసం ఇద్దరి మధ్య గొడవలు తరుచు జరుగుతున్నట్లు తెలిపారు. గతంలో నర్సింహులును శ్రీనివాసరావు చెప్పుతో కొట్టాడు.ఆరోజు నుంచి శ్రీనివాసరావుపై నర్సింహులు కక్ష పెంచుకున్నాడు. ఆ పగతోనే శ్రీనివాస్ ను చంపినట్లు పోలీసులు భావిస్తున్నారు. శ్రీనివాసరావుకు వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ పదవి ఇస్తారని ప్రచారం జరగడంతో జీర్ణించుకోలేక పోయిన నర్సింహులు.. గ్రామానికి చెందిన నలుగురి సహకారంతో శ్రీనివాసులు బహిర్భూమికి వెళ్లినపుడు రాడ్లతో కొట్టి హత్య చేయించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల్లో ఇద్దరు మైనర్లు ఉన్నట్లు సమాచారం.

ముద్దాయిలు అరెస్ట్

వాకిటి శ్రీనివాసులు హత్య కేసులో భాగంగా ఆదివారం డిఎస్పి కృష్ణ ఆచారి స్తానిక పోలీస్ స్టేషన్లో హత్యకు పాల్పడిన ముద్దాయిలను పుచ్చకాయలమాడ క్రాస్ రోడ్డు దగ్గర అరెస్టు చేసి విలేకర్ల సమావేశం నిర్వహించారు.అనంతరం డిఎస్పి శ్రీనివాసచారి మాట్లాడుతూ



.....హెూసూర్ గ్రామానికి చెందిన వాకిటి శ్రీనివాసులు మాజీ సర్పంచ్ గ కొనసాగుతూ తెలుగుదేశం పార్టీలో రాజకీయపరంగా ఎదుగుతున్న విధానాన్ని ఓరవలేక అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదిపత్యపోరుకోసం (1)ఎక్స్ ఆర్మీ కానిస్టేబుల్ గుడిసె నరసింహులు తన అనుచరులు (2)బోయ రామాంజనేయులు,కుట్రదారుడు (3)హులినేని హరికృష్ణ,కిరాయి హత్య ఒప్పుకున్న వ్యక్తి(4)వడ్డే నరసింహులు బాల నేరస్తులు (5)వడ్డే కాశినాత్(7) ఎరుకల వంశీల దగ్గర నుండి ద్విచక్ర వాహనాన్ని,కత్తి,ఐరన్ రాడులను స్వాధీనం పరుచుకొని అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.జయన్న, దేవనకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు,ఎస్సై వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా రియల్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకలు

హిందూపురం టౌన్ ఆగస్టు 18. (సూర్య వాస్తవం)
హిందూపురం పట్టణంలో తెలుగు నాడు రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆంజనేయ రెడ్డి 58 వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా



నిర్వహించారు ఈ సందర్భంగా టిడిపి నాయకులు రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు అభిమానుల సమక్షంలో ఆంజనేయ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు పలువురు అభిమానులు ఆయనకు పూలమాలలు వేసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్ఫూర్తి తో వివిధ రకాల సేవ కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని ఆంజనేయ రెడ్డి తెలిపారు హిందూపురం సబ్ రిజిస్టర్ కార్యాలయానికి సరైన ప్రహరీ గోడ లేకపోవడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడే వారని దీన్ని దృష్టిలో పెట్టుకొని నూతనంగా ప్రహరీ గోడ నిర్మించడం జరిగిందని తెలిపారు భవిష్యత్తులో ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు.

## ఘనంగా వైసిపి పార్టీ ఐటీ వింగ్ సాయి కిరణ్ రెడ్డి వివాహ వేడుకలు ....

అనంతపురం (సూర్య వాస్తవం):
అనంతపురం వైయస్సార్ పార్టీ ఐటి వింగ్ కార్యదర్శి సాయికిరణ్ రెడ్డి వివాహం ఆదివారం నాడు అనంతపురంలో ఘనంగా జరిగింది. ఈ



వేడుకకు సమీప బంధువులు, ఇరు కుటుంబ సభ్యులు, స్నేహితులు, వైయస్సార్ సిపి మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## టీటీడీలో 2వేల కోట్ల భక్తుల సొమ్ముకు రెక్కలు

దాన్ని కప్పిపుచ్చేందుకే అగ్ని ప్రమాదం.. బ్రాహ్మణ చైతన్య వేదిక ఆరోపణ
హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు డిమాండ్..
అక్రమాలకు అధికారుల వత్తాసు..

సూర్యవాస్తవం, అమరావతి, ప్రత్యేక ప్రతినిధి :
గత ప్రభుత్వంలో జరగని ఫైల్స్ దగ్ధం, ప్రమాదాలు ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఎందుకు చోటు చేసుకుంటున్నాయని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో విమర్శించారు.. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి సంబంధించిన కార్యనిర్వాహక కార్యాలయంలో అగ్ని ప్రమాదాన్ని సృష్టించి గతంలో చైర్మన్గా పనిచేసిన వై వి సుబ్బారెడ్డి కరుణాకర్ రెడ్డి చేసిన 2000 కోట్ల రూపాయల భక్తుల సొమ్ము అవినీతి బాగోతం బయటకు రాకుండా ఉండేందుకోసం అగ్ని ప్రమాదాన్ని సృష్టిం చారని, శ్రీధర్ ఆరోపించారు. ప్రభుత్వ శాఖల్లో ప్రజాధనాన్ని కాజే యటమే కాకుండా చివరాఖరుకు దేవుడు సొమ్మును కూడా కాజేసే దుశ్చర్యకు గత జగన్ ప్రభుత్వం, వైసీపీ నాయకులు దిగజారి అగ్ని ప్రమాదం సృష్టించారని విమర్శలు గుప్పించారు. శ్రీవాణి, ఎల్ వన్, వీఐపీ బ్రేక్ తదితర దర్శనాలు మరియు ఇంజనీరింగ్, ఆహార కాంట్రాక్టులు తదితర అంశాల్లో అనేక అవినీతి జరిగిందని, ఈ డబ్బంతా భక్తుల సొమ్మని, దీనిపైన తక్షణమే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై దోషులు ఎంతటి వారైనా, అధికారులు ఉన్నా సరే చట్ట ప్రకారం శిక్షించాలని శ్రీధర్ కోరారు. గత ఐదేళ్లలో జగన్ పాలనలో ఏ ఒక్క కార్యాలయంలో కూడా ఒక్క ఫైలు ఎందుకు తగలబడలేదు, ఒక్క అగ్నిప్రమాదం కూడా ఎక్కడా జరగలేదు. ఎన్నికల అయిన తర్వాత నుండి రాష్ట్రంలో వివిధ శాఖల అధికారులు జగన్ చేసిన అవినీతిని, రూల్స్ కు విరుద్ధంగా చేసినా అరాచకాలను కప్పిపుచ్చేందుకు జగన్ను కాపాడేందుకు కోసం అధికారులు తీవ్ర తాపత్రయం పడుతున్నారన్నారు. ఎన్నికల కౌంటింగ్ జరగక ముందే రాష్ట్ర సిఐడి కార్యాలయంలో ఫైల్స్ ను, హెరిటేజ్ సంస్థ కాగితాలను తగల బెట్టడం, ఆ తర్వాత ఎన్టీఆర్ జిల్లాలో గుడివాడలో ఫైల్స్ దగ్ధం చేయటం, ఆ తర్వాత పుంగనూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం సృష్టించటం, ఆ తర్వాత నిన్న తిరుమలలో టీటీడీ కార్యాలయంలో ఫైల్స్ తగలబెట్టడం ఇలా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఏర్పడగానే వైయస్ జగన్ ను,అప్పటి మంత్రులు, శాసనసభ్యులను రక్షించడం కోసం ఉన్నత స్థాయి అధికారులే స్వయంగా జగన్ నేతృత్వంలో ఈ అగ్ని ప్రమాదాలకు, దుశ్చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఇప్పటివరకు ఈ దుశ్చర్యలకు పాల్ప డుతున్న అధికారులపై ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకపోవడంతో, మిగిలిన ప్రాంతాల్లో అధికారులకు కూటమి ప్రభుత్వం అంటే అలుసుగా మారిందని శ్రీధర్ తెలియజేశారు. ఇటువంటి తప్పుడు పనులు చేసే అధికా రులను, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఫైల్స్ మాయం చేస్తున్న ఈ అధికారులను తక్షణమే చంద్రబాబు ప్రభుత్వం చట్టరీత్యా కేసులు పెట్టి చర్యలు చేపట్టాలని లేకపోతే గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి, ప్రజాధనం దుర్వినియోగం తదితర అంశాలు బయటకు వచ్చే అవకాశం లేదని శ్రీధర్ అభిప్రాయ పడ్డారు. ఈ కార్య క్రమంలో వంగవీటి చైతన్య, ఎండపల్లి శబరి, వడ్డమాను ప్రసాదు, ఫణి తదితరులు పాల్గొన్నారు.

## పురుగులు పడ్డ మ్యాంగో డ్రింక్స్ ను అమ్ముతున్న దుకాణదారులు..

కాలం చెల్లిన డ్రింక్స్ ను గ్రామాల్లో దుకాణాలకు సప్లై చేస్తున్న గోడౌన్ యజమానులు..

వీరబల్లి సూర్య వాస్తవం
అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం ఓదివీడు గ్రామం కుమ్మరపల్లిలో ఓ దుకాణంలో కాలం చెల్లిన,పురుగులు పడ్డ మ్యాంగో జ్యూసులను అమ్ముతున్నారు. ఈరోజు ఉదయం పిల్లలకు జ్యూస్ కావాలని



దుకాణం దగ్గరకు వెళ్లి మ్యాంగో జ్యూస్ ప్యాకెట్ను దుకాణదారుని వద్ద నుంచి తీసుకొని జూసు తాగగా చేదుగా ఉండడంతో గ్లాస్ లో వేసి పరీక్షించగా జ్యూస్ లో మొత్తం పురుగులు ఉన్నాయి. ఇదేంటి అని దుకాణదారుని ప్రశ్నిస్తే మాకేం తెలుసు మాకు సప్లై చేసే వాళ్ళు వేస్తున్నారు మేము అమ్ముతున్నాము అని అంటున్నారని, ఇలా దుకాణదారులు అమ్ముతున్న పురుగులు పడ్డ జ్యూస్ లు చిన్నపిల్లలు తాగితే వారి పరిస్థితి ఏంటి ఇలాంటి జ్యూసులు తాగడం వల్ల అనారోగ్యపాలు అవుతున్నారని, కాలం చెల్లిన డ్రింక్స్ అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, ఇలాంటి కాలం చెల్లిన పురుగులు పడ్డ డ్రింక్స్ ను సప్లై చేస్తున్న వారిపై ఫుడ్ కమిషన్ అధికారులు స్పందించి ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అమ్మో.... ఫీజులు ...!

**హైదరాబాద్‌లో ఎల్.కే.జీ ఫీజు రూ.3.70 లక్షలు.. పోస్ట్ వైరల్...**
**కిండర్ గార్డెన్ స్కూల్ ఫీజులపై బెంగళూరుకు చెందిన ఎ జూనియర్ వీసీ వ్యవస్థాపకుడు అవిరాల్ భట్నాగర్ కామెంట్స్.....**
**గత ఏడాది రూ.2.30 లక్షలుగా ఉన్న ఎల్.కే. జీ ఫీజు ఈ ఏడాది రూ.3.70 లక్షలకు జంప్**

హైదరాబాద్ (సూర్య వాస్తవం):
తల్లిదండ్రులు తమ బిడ్డల భవిష్యత్ బాగుండాలని కోరుకుంటారు. అందుకోసం వారికి మంచి విద్యను అందించాలని భావిస్తుంటారు. అంతేకాక బేసిక్ నుంచి నాణ్యమైన విద్యను అందిస్తే.. వారి భవిష్యత్ బాగుంటుందని తల్లిదండ్రులు భావిస్తుంటారు. ఈ క్రమంలోనే స్థిరాస్తులు, చరాస్తులు కూడబెట్టుకోవడం కంటే.. బిడ్డల చదువుల కోసం డబ్బులను ఖర్చు చేస్తుంటారు. ఏదో విధంగా కష్టపడి సంపాదిస్తూ పిల్లలను ది బెస్ట్ స్కూల్స్ లో జాయిన్ చేయాలని తాపత్రయ పడుతుంటారు.
ఇక పేరెంట్స్ బలహీనతను ప్రైవేటు స్కూల్ క్యాష్ చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ లోని కొన్ని ప్రైవేటు పాఠశాలల ఫీజుల ధరలు బెంబేలెత్తిస్తున్నాయి. ఓ స్కూల్ లో అయితే ఏకంగా రూ.4 లక్షలు ఉంది. అయితే ఏదో పెద్ద క్లాస్ కి అని అనుకుంటే పొరపాటే.. కేవలం ఎల్ కేజీ పిల్లలకే ఈ ఫీజును వసూలు చేస్తుంది సదరు స్కూల్. ఇకా వివరాల్లోకి వెళితే.... హైదరాబాద్‌లో కిండర్ గార్డెన్ స్కూల్ ఫీజులపై బెంగళూరుకు చెందిన ఎ జూనియర్ వీసీ వ్యవస్థాపకుడు అవిరాల్ భట్నాగర్ చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది.గత ఏడాది రూ.2.30 లక్షలుగా ఉన్న ఎల్.కే. జీ ఫీజు ఈ ఏడాది రూ.3.70 లక్షలకు పెరిగిందని తెలిపారు.దేశంలో రియల్ ఎస్టేట్ కంటే వేగంగా స్కూల్ ఫీజులు పెరుగుతున్నాయనిలి ఇదే అసలైన ద్రవ్యోల్బణం అని ఆయన పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా చాలా చోట్ల ఇదే పరిస్థితి ఉందన్నారు.



## వర్షం కారణంగా దెబ్బతిన్న మసీద్ మైకు

– తక్షణమే స్పందించి బాగు చేయించిన ముతవల్లి ఏమ్ షఫీయు

అనంతపురం (సూర్య వాస్తవం):
అనంతపురం అర్బన్ జామియా మజీద్ నురాని ఖబరస్తాన్ లో పనిచేస్తున్న సంరక్షకుడు బాబా వలి ఉంటున్న ఇంటి వద్ద భారీ వర్షం కారణం గా తన



పాత కొట్టం పడిపోవడంతో జామియా మసీద్ ముతవల్లి కె.ఏమ్ షఫీయుల్ల, కె.ఏమ్ షకీల్ షఫీ తెలియడంతో వారు తక్షణమే స్పందించి పడిపోయిన షెడ్ ను వేయించడంతో పాటు నూరని మస్జీద్ మైక్ ను మర్చి కొత్త మైక్ ను అమర్చరు... ఈ సందర్భంగా జామియా మస్జీద్ సభ్యులు మరియు ముఖతది లు రాష్ట్ర ముతవల్ల అసోసియేషన్ అధ్యక్షులు షకీల్ షఫీ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## శ్రావణమాసం సందర్భంగా గోశాలలో గో సేవ

అనంతపురం (సూర్య వాస్తవం):
అనంతపురం లోని స్థానిక సోముల దొడ్డి లో వెలసిన అభయాంజనేయ స్వామి దేవస్థానం లో ఉన్నా గోశాలలో గో సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కడప నగరానికి చెందిన పూజిత సహాయ సహకారాలతో



ఈ సేవా కార్యక్రమం శ్రీవారి భక్తులచే నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ రాము, ప్రమోద్ స్వామి,అనిల్ ,ప్రసాద్ ,సురేష్, ముఖేష్ ,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## గద్దర్ కుమార్తె వెన్నెలమ్మ ను మర్యాదపూర్వకంగా కలిసిన పసులురి ఓబులేసు ....

అనంతపురం (సూర్య వాస్తవం):
ప్రజా యుద్ధనౌక, అణగారిన వర్గాల గొంతుక గద్దర్ కుమార్తె డాక్టర్ వెన్నెలమ్మ, అరుణోదయ విమలక్క అనంతపురం వచ్చిన సందర్భంగా ఎం.హెచ్.పీ.ఏస్ రాష్ట్ర అధ్యక్షులు పసులురి ఓబులేసు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. అనంతరం వారు పలు విషయాలపై చర్చించారు.



## హిందూపురం పట్టణంలో రెండు దుకాణాల్లో చోరీ

హిందూపురం టౌన్, ఆగస్టు 18 (సూర్య వాస్తవం):
శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలో రెండు దుకాణాల్లో చోరీ అయినట్లు దుకాణ నిర్వాహకులు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే రోడ్డులో ఉన్న వస్త్ర దుకాణంలో, అదేవిధంగా డీఎల్ రోడ్డులో ఉన్న సాంసంగ్ సర్వీస్ సెంటర్ లో శనివారం రాత్రి సెట్టర్ ను పగలగొట్టి దుండగులు చోరీ చేశారు. కాగా ఎంతవరకు సొమ్ము దొంగతనం అయినదో తెలియాల్సి ఉంది.




# శరవేగంగా నార్పల హిందూ స్మశానవాటిక అభివృద్ధి పనులు

నార్పల హిందూ స్మశాన వాటికలో నార్పల యువత దాతల సహకారంతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నార్పల జనాభా రోజురోజుకు పెరుగుతుండడంతో పెరిగిన జనాభాకు అనుగుణంగాహిందూ స్మశాన వాటిక లేకపోవడం వల్ల ఇక్కడ ఎవరికైనా గాని కాలం తీరిన వారికి అంత్యక్రియలు చేయడానికి పలు ఇబ్బందులు పడేవారు. అయితే గత వైసిపి ప్రభుత్వం గతంలో పనిచేసిన టిడిపి ప్రభుత్వము ఒక గది, ముఖ ద్వారము, ప్రహరీ గోడ నిర్మాణాలకే పరిమితమయ్యారు.అయితే పెరిగినటువంటి జనాభాకు అనుగుణంగా ఇక్కడ స్మశాన వాటిక లేకపోవడం వల్ల పూడ్చిన శవాలను పక్కకు తీసేసి తిరిగి అక్కడే స్మశానంలోనే అదే గుంతలోనే పూడ్చాల్సిన పరిస్థితి నెలకొనింది. ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఏడెకరాలు కేటాయించినటువంటి స్మశాన వాటిక స్థలం కేవలం రెండేకరాలకే కుంచించుకు పోయింది. ఒకవైపున కూతలేరు నది వరద ప్రవాహంతో కావచ్చు, మరికొందరు ఆక్రమణదారుల వల్ల కావచ్చు ఈ స్మశాన వాటికకు కేటాయించిన స్థలం మొత్తం కూడా కుచించుకుపోయింది. దీంతో మరణించిన వారిని పూడ్చడానికి నానా తంటాలు పడాల్సి వచ్చింది.




### దాతల సహకారంతో ఆధునీకరణ పనులు

ఆధునీకరణ పేరుతో మరణించిన వారికి సమాధుల నిర్మాణం ఎక్కువగా నిర్మించడం వల్ల చనిపోయిన వారిని ఇక్కడ పూడ్చుడానికి మరో శవాన్ని పైకి తీసేసి అదే గుంతలోని పూడ్చాల్సిన దుస్థితి నెలకొంది.ముఖ్యంగా నామదారులు చెందినటువంటి వారు 5 రోజులు, 11 రోజులు దిన కర్మలు నిర్వహిస్తారు.అదేవిధంగా మొడివాల్లు తమ పితురులకు మూడురోజుల మెతుకు,9,11రోజులలో కర్మకాండలు నిర్వహిస్తారు.నామదారులు చేసే కర్మకాండలు అది కూడా రాత్రిపూట మాత్రమే నిర్వహిస్తారు. అందువల్ల ఇక్కడ దాసయ్యలను తీసుకొని రావడం ఆ కర్మకాండలు చేసుకోవడానికి వచ్చేవారు చిట్టడివిలా ఉండి అడుగులో అడుగుపెట్టి ముళ్ళ పొదలలో చేసుకోవడానికి నరకయాతన పడాల్సి వచ్చింది. దీనికి తోడు చనిపోయిన వారిని పూడ్చుడాన్ని కూడా ఇక్కడ చాలా అవస్థలు పడుతూ ముళ్ళకంపలను తొక్కుకుంటూ గుంతవరకు ఎత్తుకెళ్లి పూడ్చు కోవాల్సి వచ్చేది. అయితే పంచాయితీ వారు ఈ స్మశాన వాటికలు నిర్వహించాల్సిన ఉంది. అయితే వారికి ఉపాధి హామీ పథకం ద్వారా ఫిర్యాదులు అందజేసిన తాత్కాలికంగా కళ్ళ కొట్టేయించి చేతులు దులుపుకునేవారు.




### యువత సంకల్పంతో స్మశాన వాటిక రూపు రేఖలు మారిన వైనం




నార్పల సూర్య వాస్తవం:
ముళ్ళ పొదలు పెద్దపెద్ద మోద్దులుగా తయారు కావడం వల్ల ఇక్కడ కర్మకాండలు వచ్చే ప్రజలు సంచరించడానికి ఇబ్బందిగా ఉండేది. దీనికి తోడు వేద భూమి అయినటువంటి మన భారతదేశంలో స్మశాన వాటికనే రుద్ర భూమిగా శివునికి నిలయంగా ఆయన అంశం అయినటువంటి కాలభైరవుడు, రుద్రుడు ఇక్కడ నిలియంగా ఉంటాడనేది శివపురాణంలో పేర్కొన్నారు.ఇది తెలియక చాలామంది ఇక్కడ కొందరు కొన్ని అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించుకునేవారు. మలమూత్రాలు ఇక్కడే నిర్వహించడం వల్ల దీని యొక్క ప్రతిష్ట దెబ్బతింటుంది. దీనిని మార్చాలి అని ఒక సత్సంకల్పం తోడు ప్రజలు కాలం తీరి తనువు చాలించిన వారి తమ వారి అంత్యక్రియలను నిర్వహించుకొని వారికి కర్మకాండ చేసుకోవడానికి అనుకూల వసతులు లేవు. దీనిని ఎలాగైనా ప్రజలకు అందుబాటులో ఉంచాలని నార్పల యువత అంతర్జాలంలోని సోషియల్ మీడియలో ముఖపుస్తకం మాధ్యమం వల్ల నార్పల చిట్టడివిలా నెలకొన్న హిందూ స్మశాన వాటిక దుస్థితిని ప్రజలకు చేరవేయడంతో అది చూసినవారు దాతలు స్పందించి నార్పల యువతకు ఆర్థిక,సేవ సహకారం అందించారు.దాదాపు రూ 20లక్షల అంచనాతో అభివృధి పనులు చేపట్టారు.ఇప్పటివరకు దాతలు అందించిన ఆర్థిక సహకారం మేరకు ముళ్ళ పొదలు,మొద్దు దుంగలు తొలగించారు.విద్యుత్తు లైను మార్పు ,20వేల లీటర్ల సామర్థ్యం గల జీఎస్ఎల్ఆర్ వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులు చేపట్టారు. పంచాయతీ నీటి ద్వారా ఈ ట్యాంక్ నింపి అంత్యక్రియలకు వచ్చేవారి కాలకృత్యాలు తీర్చుకునేల పనులు చేపట్టారు. పంచాయితీ నీటి సౌకర్యం అందుబాటులో లేకుంటే ఇక్కడే బోరు వేసి ట్యాంకు ద్వారా నీటి సరఫరా అందించడానికి అనుకూల పరిస్థితులు ఏర్పాటు చేస్తున్నారు.ఈ స్మశాన వాటికలోనే శివుడి రాతి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి వేదిక ఏర్పాటు చేయడానికి సంకల్పిస్తున్నారు. స్మశాన వాటిక చుట్టూ కూడా మొక్కల పెంపకానికి శ్రీకారం చుడుతున్నారు. చనిపోయిన వారి కర్మకాండలు( దినాలు) చేసుకోవడానికి ఒక షెడ్డు ఏర్పాటు చేయడానికి సంకల్పించారు.స్మశానం చుట్టూ ఉన్న దారులు ఇరువైపులా ఉన్న ముళ్లపొదలను తొలగించారు. స్మశాన వాటిక ముందు మట్టిని ఏర్పాటు చేసి చిట్టడవిల ఉన్నటువంటి స్మశాన వాటికను ఆధునీకరణలతో అందంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమం చేపట్టిన నార్పల యువతను, దాతలను పలువురు ప్రజలు మెచ్చుకుంటున్నారు. వీరి సంకల్పం నెరవేరలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## ఘనంగా వధాన్య జన సొసైటీ వార్షికోత్సవం

–ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

అనంతపురం, (సూర్య వాస్తవం):
లిఅనంతపురం రూరల్ పరిధిలోని పంగల్ రోడ్ వద్దనున్న ఆర్డీటీ ఎకాలజీ సెంటర్ లో ఆదివారం నిర్వహించిన వధాన్య జన సొసైటీ 13వ వార్షికోత్సవంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత కలిసికట్టుగా ముందుకు సాగాలని, మరిన్ని గొప్ప ఆలోచనలతో, ఆవిష్కరణలతో సమాజ శ్రేయస్సుకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. సమాజం పట్ల బాధ్యత కలిగిన యువత విద్యా వ్యవస్థలో తీసుకురావాల్సిన మార్పుల గురించి, సమాజం పట్ల ఉండాల్సిన బాధ్యత గురించి తెలిపారు. వధాన్య జన సొసైటీ చేస్తున్న కార్యక్రమాల ద్వారా, వారి ఆలోచనలతో నేటి యువతకి స్ఫూర్తిగా నిలుస్తున్నారని అభినందించారు. సమాజం గురించి ఆలోచించే యువత వధాన్య జన సొసైటీలో ఉన్నారని, వివిధ సేవా కార్యక్రమాలను కొనసాగించాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. వధాన్య జన సొసైటీ 13వ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన



యువత దేశ శ్రేయస్సు కోసం, సమాజ సంక్షేమం కోసం పాటుపడాలని మార్గ నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ వధాన్య జన సొసైటీ కార్యక్రమాలను అభినందిస్తూ, మరింత ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ, టీఎన్ రాష్ట్ర ఐటీ అడ్వైజర్ డా. జె.చౌదరి, ఆర్డీటీ ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి, కన్ఫామ్ టికెట్ సీఈవో శ్రీపాద వైద్య, ప్రముఖ ఐటీ నిపుణుడు రామ్ కుమార్ వర్మ, పర్యావరణవేత్త లెనిన్ బాబు, డిస్కవరీ అనిల్, వధాన్య జన సొసైటీ ఫౌండర్ అశోక్ పడపాటి, వధాన్య జన సొసైటీ కో ప్రెసిడెంట్ అరుణ్, వధాన్య మిత్ర బృందం, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా కురుగుంట మనోహర్

అనంతపురం,( సూర్య వాస్తవం):
బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా కురుగుంట మనోహర్ ను నియమిస్తున్నట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు మంజుల వెంకటేష్ నియామక పత్రాన్ని ఆదివారం నాడు అందజేశారు.ఈ సందర్భంగా కురుగుంట మనోహర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే నరేంద్ర మోడీ, బిజెపి ప్రభుత్వాన్ని బలపరచడమే ఏకైక మార్గమని పేర్కొన్నారు,విద్యార్థి యువజన ప్రజా సమస్యలు ఏవి మా దృష్టికి వచ్చిన వాటి తక్షణ పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు,భవిష్యత్తు కాలంలో జిల్లాలో పార్టీ బలోపితానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతకు సహకరించిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశికి,బిజెపి జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు, బీజేవైఎం రాయలసీమ జోనల్ ప్రెసిడెంట్ సూర్య ప్రకాష్ కి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు మంజుల వెంకటేష్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.



## సే నో టు డ్రగ్స్...

– అనంతపురంలో డ్రగ్స్ రహిత సమాజం కోసం డిస్కవర్ అనంతపురం అనిల్ ముందడుగు

– జిల్లా కలెక్టర్ తో డ్రగ్స్ క్యాంపెయిన్ పోస్టర్లు విడుదల

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):
అనంతపురంలో డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రభుత్వం తో పాటు సమాజంలోని అన్ని వర్గాలు సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, డిస్కవర్ అనంతపురం అనిల్ పిలుపునిచ్చారు. సమాజానికి పట్టిన చీడపురుగు వంటి డ్రగ్స్ను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరముందన్నారు. డ్రగ్స్ వినియోగం దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు సోషల్ మీడియాతో పాటు 'సే నో టు డ్రగ్స్' పోస్టర్లును విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ .... మత్తు పదార్థాల బారిన పడటం వల్ల యువత బంగారు భవిష్యత్ నాశనమవుతుందన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరు నడుం బిగించాలన్నారు. చదువుకునే వయస్సులో యువత చెడు వ్యసనాల బారిన పడకుండా క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. మత్తు పదార్థాలు ఆరోగ్యాలను నిర్వీర్యం చేస్తూ ఎంతో మంది జీవితాలు మధ్యంతరంగా ఆగిపోతున్నాయన్నారు. డ్రగ్స్ రహిత అనంతపురం ధ్యేయంగా డ్రగ్స్ వాడకం వల్ల ఎలా జీవితాలు నాశనం అవుతాయి అనేది ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి కోసం ఈ పోస్టర్లును డిస్కవర్ అనంతపురం అనిల్ డిజైన్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఈకాలజీ డైరెక్టర్ మల్లారెడ్డి ,మాజీ అడ్వైజర్ ఐటీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జై చౌదరి ,ప్రజా గాయకుడు లెనిన్ బాబు, అరకు కాఫీ వ్యవస్థాపకులు రామ్ , కన్ఫార్మేడ్ టికెట్ సీఈవో వైద్య , మరియు వధాన్య అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు




## అనంతపురం జిల్లా నూతన జేఏసీ కమిటీ ఏర్పాటు

అనంతపురం (సూర్య వాస్తవం):
అనంతపురం జిల్లా ఉపాధ్యాయ భవన్ లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ జేఏసీ నూతన కార్యవర్గ రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేశారు . రామునాయక్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ జేఏసీల వ్యవస్థాపక అధ్యక్షుడు జే ఓబుల్ రాజు, రాష్ట్ర అధ్యక్షులు నరేష్ కొడవండ్ల వారిని నియమిస్తూ మహిళా అధ్యక్షురాలు అత్తర్ గౌసియా ఉ




పాధ్యక్షురాలు మీనుగుల లలిత బలపరిచారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షుడు బి కిషోర్, బేడ బుడగ జంగాల అధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఈ కమిటీని బలపరిచారు.

## అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం ప్యాకెట్ల స్వాధీనం

చిలమత్తూరు ఆగస్టు 18. (సూర్య వాస్తవం)
చిలమత్తూరు మండలంలోని కొడికొండ చెక్ పోస్ట్ లో ఓ వ్యక్తి వద్ద నుంచి 40 టెట్రా ప్యాకెట్ల కర్ణాటక మద్యం స్వాదీనం చేసుకున్నట్టు ఎస్ఐ మునీర్ అహ్మద్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కర్ణాటక మద్యం తరలిస్తున్నారన్న సమాచారం మేరకు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా టీవీఎస్ ఎక్స్ ఎల్ లో కర్ణాటక మద్యం తరలిస్తుండగా వ్యక్తిని అరెస్టు చేశామన్నారు. ద్విచక్ర వాహనం సీజ్ చేసి నిందితుడిపై కేసు నమోదు చేశామన్నారు.



## శ్రీ రామ గజ్జెపూజ మహోత్సవంలో గ్రామస్తుల కోలాహలం కేరింతల నడుమా, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి.

అన్నమయ్య జిల్లా (రైల్వే కోడూరు సూర్య వాస్తవం)

రైల్వే కోడూరు మండలంలోని రాఘవరాజుపురం పంచాయతీలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు శ్రీరామ గజ్జె పూజ మహోత్సవ కార్యక్రమానికి రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి పంచాయతీలోని గ్రామస్తులు అభిమానులు కార్యకర్తలు అభీష్టం



మేరకు శనివారం రాత్రి రాఘవరాజుపురం పంచాయతీ గంగరాజుపురం హరిజనవాడలో నిర్వహించిన గజ్జె పూజ మహోత్తర మహోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. వారికి స్థానిక వైసిపి నాయకులు గ్రామస్తులు కార్యకర్తలు అభిమానులు కోలాహలం కేరింతల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. అలాగే మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇక్కడ గ్రామస్తులు, అభిమానులు చూపిస్తున్నఅభిమానం ఎప్పటికీ మరువ రానిదిని మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19న సోమవారం కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం)

**మండల, డివిజన్ స్థాయిలో పరిష్కారం దొరకని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమంకు రాగలరు: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

అన్నమయ్య జిల్లా సూర్య వాస్తవం:

ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 19న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.




అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

## దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం

చెన్నూరు కడప జిల్లా సూర్య వాస్తవం ఆగస్టు 15=

మండలంలోని రామనపల్లి , హరిజనవడకు చెందిన లింగంపల్లి సుబ్బారాయుడు వయసు 46 సంవత్సరాలు అనారోగ్యానికి గురియై ఆదివారం మృతి చెందడం జరిగింది, ఈ విషయాన్ని స్థానికులు అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు తంగెళ్ల గురయ్య, బ్రహ్మయ్య దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి మృతుడు లింగంపల్లి సుబ్బరాయుడుకు పూలమాలవేసి వారి



కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మృతుని దహన సంస్కారాల కొరకు 2000 రూపాయలను అందజేయడం జరిగింది, అదేవిధంగా మృతిని మృతుని కుటుంబానికి ఎల్లవేళలా అండదండగా అందుబాటులో ఉంటామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవ సమితి సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి దాటుతుండగా కారు డి వ్యక్తి మృతి

– శోకసముద్రంలో కుటుంబ సభ్యులు

దువ్వూరు, సూర్య వాస్తవం

కడప కర్నూలు జాతీయ రహదారిలోని కానగుదురు వద్ద షేక్ షరీఫ్ రోడ్డు దాటుతుండగా కారు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మండల పరిధిలోని కృష్ణం పల్లె గ్రామానికి చెందిన షేక్ దస్తగిరి ఆదివారం దువ్వూరులో వివాహం కార్యక్రమానికి హాజరై తిరిగి ఇంటికి వెళు తుండగా కాన గూదూరు గ్రామ సమీపంలో జాతీయ రహదారి దాటుతుండగా కడప నుంచి నంద్యాల వైపు వెళుతున్న కారు ఢీకొనడంతో షేక్ షరీఫ్( 47) అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ ఐ వినోద్ కుమార్ తెలిపారు. మృతునికి భార్య, కుమార్తె, ఇద్దరు మగ పిల్లలు ఉన్నట్లు తెలిపారు. మృతదేహం ప్రొద్దుటూరు జిల్లా హాస్పిటల్ కు పోస్టుమార్టం కొరకు తరలించినట్లు తెలిపారు. ఈమెకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.






# కుందూనది తీరంలో వరినాట్లు..!

కృష్ణానది బేసిల్లోని ఎగువన కురిసిన భారీ వర్షాల కారణంగా జలాశయాలు పూర్తి స్థాయిలో నిండాయి.రాయల సీమ జిల్లాలకు తలమానికంగా నిలిచిన శ్రీశైలం జలాశయం నుంచి ఈ ప్రాంతానికి వరద నీరు విడుదలైంది. శ్రీశైలం జలాశయంలో అంతర్ భాగమైన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా రాయల సీమ జిల్లాలకు భారీ స్థాయిలో నీరు సరఫరా అవుతోంది. అందులో భాగంగా కడప జిల్లాలోని కుందూ, పెన్నానదులు పూర్తి స్థాయిలో ప్రవహిస్తున్నాయి. ఆ ప్రధాన నీటి వనరుల్లో ఒకటైన కుందూనది తీర ప్రాంతంలో వరి నాట్లు ప్రారంభించారు.



కుందూనది తీరంలో ఉన్న పెద్దముడియం. రాజుపాలెం, దువ్వూరు, ప్రొద్దుటూరు, చాపాడు. ఖాజీపేట, కమలాపురం, వల్లూరు, చెన్నూరు, మండలాల పరిధిలో విస్తారంగా పంట పొలాలు ఉన్నాయి. చాలా వరకు ఈ పంట పొలాలు కేసి కెనాల్, దాని అనుబంధ మైన చాపాడు ఛానల్ సాగు నీటి వనరులకు అనుబంధంగా పెనవేసుకున్నాయి. ఈ ప్రాంతంలో ఖరీఫ్, రబీ సీజన్లో పంటలు సాగు అవుతుంటాయి. మరి ముఖ్యంగా కుందూనదిలో ఏడాది కాలంలో 8,9 నెలల పాటు సాగు నీరు ప్రవహిస్తూ ఉంటుంది.

**కుందూ నది ఆధారంగా పంటలు -వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు**

దువ్వూరు, సూర్య వాస్తవం :

శ్రీశైలం జలాశయం నుంచి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా విడుదల అయ్యే నీటితో పాటు నంద్యాల చెరువు నుంచి కుందూనదికి నీరు వస్తుంది. అలాగే బనకచర్ల రిజర్వాయర్,అవుకు జలాశయం ద్వారా నీరు సరఫరా అవుతుంది. ఈ ప్రాంతంలో కురిసే వర్షాల వల్ల కుందూనదిలో నీరు ప్రవహిస్తుంది. అందువల్ల ఈ నదీ తీరాన ఉన్న పంట పొలాల్లో రెండు కార్లు పైరు సాగవుతుంది. కేసి కెనాల్ పరిధిలో 92 వేల ఎకరాల విస్తీర్ణంలో ఆయకట్టు భూములు ఉన్నాయి. అందులో 15శాతం మేరకు నది తీరాన పంట పొలాలు ఉన్నాయని తెలుస్తోంది. దువ్వూరు మండలంలోనే దాదాపు వెయ్యి ఎకరాలు పంటలు సాగు చేయడం జరుగుతుంది. అందులో భాగంగానే మండల పరిధిలోని మాచనపల్లె, నెలటూరు, పెద్ద జొన్నవరం, జిల్లెళ్ళ, కానగూదూరు, తదితర గ్రామాల్లో వరి పంట సాగు చేయడం జరుగుతుంది. ఈ ప్రాంతంలో ముమ్మరంగా వరి నాట్లు వేయటం జరుగుతోందని రైతులు పేర్కొంటున్నారు. కాలం కలిసి రావడంతో కేసి కెనాల్ పరిధిలో కూడా ముమ్మరంగా వరి నార్లు వేయటం జరిగిందని రైతులు అంటున్నారు. రాష్ట్రంలోని శ్రీశైలం జలాశయంలోకి నీరు ఆశించిన మేరకు రావడంతో రైతుల్లో ఆశలు చిగురించాయి. దీంతో కేసి కెనాల్ కు సకాలంలో నీరు విడుదల అయింది. అయితే ఇటీవల శ్రీశైలం జలాశయం నుంచి రాయలసీమ ప్రాంతానికి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీరు విడుదల కావడంతో ఆ నీరు కుందూనది ద్వారా సోమశిల ప్రాజెక్టుకు వెళుతోంది. గత రెండు వారాలుగా కుందూనదికి వరద నీరు చేరడంతో



పంటల సాగును రైతులు ముమ్మరం చేశారు. బోరు బావులు, ఫిల్టర్లు ఆధారంగా ముందుగా వరి నార్లు పోసుకున్న రైతులు వరి నాట్లు వేయటం జరుగుతోంది. అదేవిధంగా ఆరుతడి పంటలు కూడా సాగు చేయడం జరుగుతోంది. పసుపు, పత్తి, వేరుశనగ పంటల సాగు చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో తగినంతగా నీరు చేరడంతో కేసి కెనాల్ నీటి విడుదలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయడం జరిగింది. కేసి కెనాల్ కు నీరు విడుదల కావడంతో రైతులు పంట సాగుపై పూర్తిగా నిమగ్నమయ్యారు. గత ఏడాది సరైన వర్షాలు లేక కేసీ కెనాల్ కింద వరి పంట తక్కువగా సాగు అయింది. అయితే ఈ ఏడాది ఈ ప్రాంతంలో తగిన వర్షాలు లేక పోయినా కృష్ణా నది బేసీల్లో కురిసిన వర్షాల వల్ల శ్రీశైలం జలాశయం నుంచి వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో కుందూ నదీతీరంతో పాటు కేసీ కెనాల్ కింద రైతులు ముమ్మరంగా పంటల సాగు చేస్తున్నారు. దువ్వూరు మండలంలోని కొండ కింది గ్రామాలలో కొన్ని బోరు బావులలో నీరు రాక, వేసుకున్న పంటలు ఎండిపోతున్నాయని కొందరు రైతులు తెలుపుతున్నారు. ప్రజా ప్రతినిధులు జిల్లా ఉన్నతాధికారులు దృష్టి పెట్టి తెలుగంగ కాలువ నుంచి పిల్ల కాలువలు తీసి ఆ కాలువల ద్వారా నీరు విడుదల చేస్తే బోరుబావులలో నీటి శాతం పెరిగి సమృద్ధిగా పంటలు పండించుకోవచ్చు అని రైతన్నలు ప్రభుత్వానికి తెలియజేస్తున్నారు.

## వైసీపీ నేత కంచెం రెడ్డి బాల వెంకటరెడ్డి మృతికి రెడ్డి సోదరుల సంతాపం

ముక్కు సూటి మనిషి కంచెం రెడ్డి మృతి బాధాకరం... రెడ్యం సోదరులు.

మైదుకూరు సూర్య వాస్తవం

మైదుకూరు నియోజకవర్గం లోని ఖాజీపేట మండలం కొత్తపేటకు చెందిన వైసీపీ నేత కంచెం రెడ్డి బాల వెంకటరెడ్డి చిన్న (56) వయసులో మరణించడం అత్యంత బాధాకరమని వైసిపి నేత ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్డి వెంకటసుబ్బారెడ్డి వైసీపీ నేత కేసి కెనాల్ ప్రాజెక్టు వయసు చైర్మన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు ఆవేదన వ్యక్తపరిచారు .

కంచెం రెడ్డి బాల వెంకటరెడ్డి ఆకస్మికంగా శనివారం అర్ధరాత్రి మరణించారు . ఆదివారం ఉదయం బాల వెంకటరెడ్డి స్వగృహం కొత్తపేటలో ఆయన మృతదేహం పై రెడ్యం సోదరులు పూలమాల వేసి ఘన నివాళి అర్పించి సంతాపం వ్యక్తపరిచారు .వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి ఓదార్చారు. ముక్కుసూటి మనిషి బాల వెంకటరెడ్డి మృతి చెందడం బాధించిందన్నారు. వారి కుటుంబానికి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ధైర్యాన్ని, స్థైర్యాన్ని మనోనిబ్బరాన్ని ఇవ్వాలని ప్రార్థించినట్లు రెడ్యం సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు శెట్టిపల్లి సిద్ధారెడ్డి పుల్లల చెరువు భాస్కర్ రెడ్డి మేడ సుబ్బరాయుడు పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.



## రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): రక్తదానం ప్రాణదానంతో సమానమని జిల్లా ప్రభుత్వాసుపత్రి బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ డాక్టర్ గోపాల్ తెలిపారు. ఆదివారం పద్మవిభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలలో భాగంగా ఆదివారం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో మెగా అభిమానులచే మెగా రక్తదాన




శిబిరం నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు జరిగిన ఈ శిబిరంలో మెగా అభిమానులు పెద్ద సంఖ్యలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ డాక్టర్ గోపాల్ మాట్లాడుతూ చిరంజీవి పుట్టినరోజు వారోత్సవాలు సందర్భంగా మెగా అభిమానులు రక్తదానం చేయటం ఆనందకరమన్నారు. మెగా అభిమానులు ఇలాంటి సేవా కార్యక్రమలు మరిన్ని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు రామారావు, షరీఫ్ టైర్స్, చంద్రధర్, హిమమ్, బాబు రావు, మధు, సుబ్బారెడ్డి, కొత్తపల్లి శంకర్, రాజు, రాము, జహీర్, గౌస్, జనసేన హేమంత్, షేక్ నాయక్, చెన్న రవి, పల్లా రఘు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక వేడుకలు

సిద్దవటం సూర్యవాస్తవం

సిద్దవటం మండలంలోని పార్వతీపురం ఎస్పీబీవిడి సభా హైస్కూల్లో 1971-72 నుంచి 1975-76 వ సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల




అపూర్వ కలయిక వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. అప్పటి ఉపాధ్యాయులు, కే. వి. ప్రసాద్, తిరువెంగలయ్య, నల్లు సంజీవయ్య, చేపూరి బాలకృష్ణయ్య లు, అప్పటి నాన్ టీచింగ్ సిబ్బంది జనాపాటి రంగయ్య, ఏం. డి. పిచయ్య లు హాజరై ఎంతో సంతోషాన్ని పంచుకొని పాత జ్ఞాపకాలు, అనుభూతులు నెమరవేసుకొని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే స్వర్గస్తులైన నాటి హెడమాస్టర్ జొన్నదుల సుబ్బారాయుడు, ఏం.వి. కృష్ణయ్య, బోడగాల నారాయణ, మేరువ లీలాకృష్ణయ్య, మసావేంకటయ్య, ఎం.డి. సుబ్బన్న, డి. కేశవులు ఉపాధ్యాయులును స్మరించుకొని వారికి మౌనంతో శ్రద్ధాంజలి ఘటించారు. హాజరైన అప్పటి ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి వారికి జ్ఞాపికలను అందించారు. అలాగే పాఠశాల యాజమాన్యం మరియు హెడమాస్టర్ ఏం. డి. మధుసూదన్ ను సన్మానించి పాఠశాలకు ప్రత్యేక బహుమతి అబ్దుల్ కలాం చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమనికి ప్రధాన సూత్రాధారులు మరియు పూర్వ విద్యార్థులు అయిన బోడ దామోదర్, ఏం. డీ. శ్రీహరి, అవ్వారు సుబ్బయ్య, సి. వి. వేణుగోపాల్ రెడ్డి, సి. వి. సుబ్బమ్మ, వాడిశా సుబ్బారాయుడు ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా సామల వెంకట సుబ్బయ్య పూర్వ విద్యార్థి ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా జ్ఞాపికలు అందజేశారు. అనంతరం నిర్వహించిన సంస్కృతిక కార్యకలాపాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## జూనియర్ డాక్టర్ మౌనిక ను అత్యాచారం చేసిన దోషుల్ని ఉరితీయాలి

అన్నమయ్య జిల్లా ఆర్ఎంపీ, పి.ఎం.పి అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన డిమాండ్

రాయచోటి సూర్య వాస్తవం

కోల్ కత్తా ఈనెల తొమ్మిదోన మహిళా జూనియర్ డాక్టర్ మౌనికపై అత్యాచారం చేసిన వారిని కఠినంగా ఉరితీయాలని నిరసిస్తూ రాయచోటి అన్నమయ్య జిల్లా ఆర్ఎంపి పి.ఎం.పి యూనియన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం రాత్రి బస్టాండ్ నుండి బంగ్లా వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. మహిళా డాక్టర్ ను అత్యాచారం చేసిన దోషులను ఉరితీయాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కెవిఎస్ నాయుడు , జాయింట్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి ,ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరశంకర్లు మాట్లాడుతూ ఏరోజైతే మహిళలపై అత్యాచారాలు దాడులు జరగకుండా ఆగుతాయో అప్పుడే భారతదేశానికి పూర్తి స్వాతంత్ర్యం వచ్చినట్లు అని అన్నారు. ప్రాణాలు కాపాడే వైద్యులకే ప్రాణాలకు దిక్కు లేకపోతే ఏం చేయాలని ఊపిరి పోసే వారిని ఊపిరి తీస్తున్నారని వైద్యుల ప్రాణాలకే దిక్కు లేకపోతే పరిస్థితి అమానుషమని ఆర్ఎంపీ వైద్య నిరసన ప్రదర్శనలో ఆవేదన వ్యక్తం చేశారు పీజీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వైద్యురాలి హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోస్టుమార్టం నివేదిక ఒకరి వల్ల జరిగిన విషయం కాదని తెలియజేస్తున్నప్పటికీ కాల్ కత్తా పోలీసులు ఒక్కరినే ఎలా అరెస్ట్ చేస్తారని నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మహాల్ రవీంద్ర, ట్రెజర ర్ అబ్బవరం దొరబాబు, చిన్నమండెం ఆర్.ఎం.పి ప్రెసిడెంట్ రామరాజు సంబేపల్లి ప్రెసిడెంట్ నాయుడు, అబ్బవరం రెడ్డయ్య, చాంద్ భాష, ఉమా శంకర్, ఎస్ గణేష్ కుమార్, రంజిత్ రాయల్, బివి రమణ, మోట కట్ల మోహన్, సూర్య ప్రకాష్, బాలుడు, రవి చుట్టుప్రక్కల మండలాల ఆర్ఎంపీలు పీఎంపీలు పాల్గొన్నారు



## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటాం: కాణిపాకం ఎస్సై ధరణీధర్

ఐరాల సూర్య వాస్తవం న్యూస్ ఆగస్టు 18.

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం ఐరాల మండలం కాణిపాకం నూతన ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ధరణిధర్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ, కాణిపాకం ఆలయానికి వచ్చే భక్తులకు




బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తగిన చర్యలు తీసుకుంటామని, ఆలయ గుడి భద్రతలు కాపాడడానికి ప్రజలందరూ సహకరించాలని శాంతి భద్రతల దృశ్య ప్రత్యేక దృష్టి సారిస్తామని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఆయన తెలియజేశారు. గత బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి లోపాలు జరిగి ఉన్న రాబోయే బ్రహ్మోత్సవాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామని ఎస్ పి డి ఎస్ పి సర్కిల్ ఇన్స్పెక్టర్ వారి ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని కాణిపాకం ఎస్సై ధరనిధర్ తెలిపారు. గ్రామస్తులతో అధికారులతో మాట్లాడి వన్ వే పై ఒక నిర్ణయం తీసుకుంటామని ఎస్సై ధరణి దగ్గర తెలియజేశారు

## తిరుమల షెడ్స్ లో.. విజిలెన్స్ తనిఖీలు..!

భద్రత పై అప్రమత్తం..

సూర్యవాస్తవం, తిరుమల, ప్రతినిధి:

తిరుమల బాలాజీ నగర్ లో అనధికారికంగా ఉన్న వ్యక్తులపై టీటీడీ విజిలెన్స్, పోలీస్ శాఖలు ఆదివారం తనిఖీలు నిర్వ హించాయి. టీటీడీ సివిఎస్వో శ్రీ శ్రీధర్ ఆదేశాల మేరకు టీటీడీ విజిలెన్స్, భద్రతా సిబ్బంది స్థానిక పోలీసుల సహకారంతో ఆదివారం తిరుమల లోని బాలాజీ నగర్ వెనుక భాగంలో ఉన్న కార్మికుల నివాసాలపై దాడులు నిర్వహించారు. గతంలో తిరుమలలో వివిధ నిర్మాణ పనుల్లో కూలీలుగా పనిచేసిన కార్మికుల కోసం తాత్కా లిక షెడ్లను వారి నివాసం కోసం ఏర్పాటు చేశారు. అయితే, తిరుమలలో పనులు పూర్తయిన ప్పటికీ, కాంటాక్టర్ వెళ్లిపోయినప్పటికీ, చాలా మంది ఇప్పటికీ 70కి పైగా షెడ్లలో తిరుమలలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇందులో కొంతమంది అనధికార వ్యక్తులు కూడా ఉన్నారు. తిరుమల భద్రతను దృష్టిలో ఉంచుకుని విజిలెన్స్ అధికారులు ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య నిర్వహించిన జాయింట్ ఆపరేషన్‌లో కార్మికుల జాబితాను ధృవీకరణ కోసం ఇంజినీరింగ్ విభాగానికి పంపించారు. అనధికారికంగా ప్రవేశించే వారిని నిలువరించేందుకు ఇకపై ఇలాంటి దాడులు నిరంతరాయంగా నిర్వహింపబడతాయని టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది.

కావున తిరుమలలో అనధికారికంగా నివసిస్తున్న వ్యక్తులు, సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వారిపై చట్టపరమైన చర్యలుతీసుకుంటామని టీటీడీ తెలియజేస్తోంది.

## వైద్యురాలికి మీడియా మిత్రుల అశ్రునివాళి

ప్రొద్దుటూరు (సూర్య వాస్తవం):

కోల్ కత్తా లో వైద్యురాలి దారుణ హత్య నేపథ్యంలో ప్రొద్దుటూరు ప్రెస్ క్లబ్ లో ఆదివారం రాత్రి వైద్యురాలికి మీడియా మిత్రులు అశ్రునివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన వైద్యురాలి చిత్రపటానికి పూలు చల్లి శ్రద్ధాంజలి ఘటించారు. కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. వైద్యురాలి ని దారుణంగా హత్య చేసిన




నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాలు మారిన మహిళలకు రక్షణ లేకపోవడం చాలా దారుణమని మీడియా మిత్రులు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు హాజరయ్యారు.

## సీనియర్ జర్నలిస్ట్ త్యాగమూర్తి శర్మ మృతి సాహితీ లోకానికి తీరని లోటు..

సంతాపం తెలిపిన పలువురు ప్రముఖులు..

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :

సీనియర్ జర్నలిస్ట్, సాహితీ కురువృద్ధ భీష్ముడుగా మదనపల్లెలో ప్రసిద్ధిగాంచిన పురాణం త్యాగమూర్తి శర్మ మృతి చెందడం బాధాకరమని టీఎస్ఏ కృష్ణమూర్తి, డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు, ఎన్.మునిగోపాల కృష్ణ, డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, లింగాల యుగంధర్ ఆచారిలు విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ.. మెక్సా స్థాపకులలో ఒకరుగా, మదనపల్లి చేతన కళా పరిషత్ కార్యదర్శిగా, మదనపల్లి రచయితల



సంఘం కార్యదర్శిగా మరియు అధ్యక్షులుగా ఎనలేని సాహితీ సేవలను సీనియర్ మోస్ట్ జర్నలిస్ట్ పురాణం త్యాగమూర్తి శర్మ అందించారని గుర్తు చేశారు. మదనపల్లెలో దాదాపు 45 నాటకాలు వేయించి మదనపల్లి ఖ్యాతిని రాష్ట్రవ్యాప్తం చేశారని కొనియాడారు. పద్యం మీద మంచి పట్టున్న వీరు ఇటీవల కాలంలో మూడు గ్రంథములను ప్రచురించారన్నారు. మదనపల్లె రచయితల సంఘం ద్వారా గత కాలంలో వెలువడిన మారసం కథా గుచ్ఛం,మరసం సాహితీ సౌరభాలు గ్రంథాలకు కరణం బాలసుబ్రమణ్యం పిల్లై జతలో సంచాలకత్వం వహించారు.జిడ్డు కృష్ణమూర్తి జన్మస్థానమైన భవనానికి ఇన్చార్జిగా చీర కాలంగా సేవలందించారు.ఆంగ్ల భాష నుండి అనేక చారిత్రక అంశాలను తెలుగులోకి అనువదించారు. ప్రఖ్యాత రచయిత సిహెచ్ వెంకటరత్నం (ద్వారకా) సారధ్యంలో నడిచిన ఆలోచించండి మాసపత్రికకు చాల కాలం పాటు ఎడిటరుగా పనిచేశారన్నారు.శతావధాని సివి సుబ్బన్న మొదలు శ్రీశ్రీ వరకూ అనేకమంది కవులు, పండితులు,రచయితలను మదనపల్లెకు రప్పించి స్వయంగా ఆదిత్య మిచ్చి కార్యక్రమాలు నిర్వర్తింపజేశారన్నారు. వేదవిహిత కర్మలను ఎలా ఆచరించాలో ఆసక్తి కలవారికి ఎంతో వివరంగా బోధించే వారన్నారు.ఆయన అకాల మరణం సాహితీ లోకానికి తీరని లోటని వారు వెల్లడించారు.అదేవిధంగా ఆయన మృతి పట్ల పట్టణంలోని ప్రముఖులు,రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు.

## కలకత్తాలో ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం చేసిన వారిని వెంటనే శిక్షించాలి

ఏపీ తెలుగు నాడు జిల్లా అధ్యక్షులు శరత్ కుమార్

బంగారు పాల్యం సూర్య వాస్తవం న్యూస్ ఆగస్టు 18:

చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలానికి ఏపీ తెలుగు నాడు జిల్లా అధ్యక్షులు శరత్ కుమార్ కలకత్తాలో జరిగినటువంటి సంఘటనపై బంగారుపాళ్యం నందు పత్రికా విలేకరుల సమావేశంలో ఆదివారం మాట్లాడుతూ,ప్రతి హాస్పిట లో పనిచేయుచున్న నైట్ డ్యూటీ ప్రతి డాక్టర్స్ కి పారామెడికల్స్ కి మెడికల్ డిపార్ట్మెంట్ నందు ఇటువంటి సంఘటన చాలా బాధాకరమని, కలకత్తాలో జరిగినటువంటి ఈ సంఘటనలో ట్రైనీ డాక్టర్ మీద అత్యాచారం చేయడం విచక్షణ రహితంగా ఆమెను సమాజానికి వైద్యం అందించేటువంటి అభాగ్యురాలని వైద్యం చేయిస్తున్నటువంటి మహిళా డాక్టర్ ని ఈ విధంగా కొంతమంది క్రూర మృగాలు రాత్రి వెళ్లి రేప్ చేసి అత్యాచారం చేసి చంపడం అనేది దారుణం అని ఇది పునరావృతం కాకుండా ప్రతి ఒక్క హాస్పిటల్ నందు సీసీ కెమెరాలు అలాగే సెక్యూరిటీ ఫోర్సును ఎలాగైనా నైట్ టైం లో పెంచి డాక్టర్స్ కి పారామెడికల్ కి ప్రొటెక్షన్ ఇచ్చి నాన్ బెయిల్ సెక్షన్ కూడా వర్తింపజేయాలని ఏపీ తెలుగు నాడు జిల్లా అధ్యక్షులు శరత్ కుమార్ తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ మెడికల్ అండ్ హెల్త్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి.భాను ప్రకాష్ ఈ సంఘటనపై ఖండించారు. ఆదివారం వినతిపత్రాన్ని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి, ఏపీ మెడికల్ హెల్త్ ఆరోగ్య శాఖ మంత్రివర్యులకు వినతి పత్రం సమర్పిస్తున్నట్లు తెలియజేశారు. చిత్తూరు ప్రభుత్వ హాస్పిటల్ జీహెచ్ నందు కూడా అభద్రత ఉందని ఇదివరకే తెలిసిందని దీనిపై కూడా చర్యలు తీసుకోవాలని,చిత్తూర్ అపోలో ఓపి నందు పేషెంట్ తో పాటు కొంతమంది లోపలికి ఎంటర్ అవుతున్నారని



ఇరువర్గాలు ఘర్షణపడి లోపలికి వెలుతున్నటువంటి వారిని వారి ద్వారా ట్రీట్మెంట్ చేస్తున్నటువంటి వైద్య సిబ్బందికి క్యాజువాలిటీ డాక్టర్స్ కి కూడా భయాందోళన చెందుతున్నారు.

కాబట్టి వీటిలో కూడా పరిశీలించి ప్రతిచోట ప్రొటెక్షన్ ఇచ్చి ఒక క్రమ పద్ధతిని పాటించాలని ఆయన తెలిపారు.ఈ విషయాన్ని పై అధికారులు వారికి తీసుకుపోతామని చెప్పడం కూడా జరిగింది. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కి ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు కి ఈ విషయాన్ని జిల్లా తెలుగు నాడు అధ్యక్షులు శరత్ కుమార్ తెలియజేశారు. ఎలాగైనా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు వైద్య సిబ్బందికి రక్షణ కల్పిస్తామని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు హామీ ఇవ్వడం జరిగిందని శరత్ కుమార్ తెలియజేశారు.

## దళిత మహిళ మృతిపై మిస్టరీని ఛేదించండి

అనుమానిత మహిళల మీద విచారణ ప్రారంభించాలి

ఆత్మహత్య గల కారణాలు తెలియజేయాలి

పోలీసులను డిమాండ్ చేసిన ఎంఎస్ పి నేతలు

కుప్పం ఆగస్టు 18 సూర్య వాస్తవం

కుప్పం మండలం పరమ సముద్రం గురుకుల పాఠశాలలో అనుమానాస్పద రీతిలో మృతి చెందిన దళిత మహిళ సెల్వి మరణానికి కారుకులైన



మహిళల మీద చర్యలు తీసుకోవాలని మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు దేవరాజ్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె మృతి పై ఓ ప్రకటన విడుదల చేశారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని పరమ సముద్రం గ్రామంలోని దళిత మాల కులానికి చెందిన (50) గత పది సంవత్సరాల నుండి కస్తూరిబా పాఠశాలలో హౌస్ కీపింగ్ పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుని జీవించేది. ఆమెకు ముగ్గురు ఆడపిల్లలు ఒక మగ బిడ్డ సంతానం. శనివారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఉన్నట్టుండి పక్కనే ఉన్న పాఠశాల నీటి సంపులో పడి ఆత్మహత్య చేసుకుందని ఆమె భర్తకు ఫోన్ రావడంతో ఆయన వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని కొన ఊపిరితో ఉన్న సెల్వి ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.దీంతో ఆమె అప్పటికే మృతి చెందని వైద్యులు ధృవీకరించారు.

దళిత మహిళ అనుమానాస్పద రీతిలో మరణించడం వెనుక ఉన్న గల కారణాలు




మిస్టరీగా ఉందని ఆమె భర్త రాతపూర్వక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదులో నలుగురు ఆమెతో పని చేసే తోటి సిబ్బంది మీద అనుమానం వ్యక్తం చేశాడు . ఈ విషయం పై ఎమ్మెస్ కి నాయకుడు దేవరాజు మాదిగ బృందం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారిని ఓదార్చి అక్కడి నుండి నేరుగా ఆమె పనిచేస్తున్న కస్తూరిబా పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులను విచారించి సమాచారం సేకరించారు. అక్కడి నుండి నేరుగా ఆమె చనిపోయిన సంపు నీటిని పరిశీలించారు. అక్కడ సంపు నీటి మీద ఉన్న డోర్ కు తాళం లేని విషయాన్ని గమనించగా కొత్త తాళం తీసుకొచ్చి పాఠశాలలో ఉన్న సిబ్బంది వేశారని సమాచారం అక్కడున్న ప్రిన్సిపాల్ ను తక్షణమే అక్కడ ఉన్న సంప్ కు రక్షణ వలయాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.

అనంతరం కుప్పం పట్టణంలో ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని పత్రికా ప్రకటన విడుదల చేశారు. సెల్వి మరణం నిజంగానే ఒక మిస్టరీ లా ఉందని ఎవరైతే అనుమానితులు ఉన్నారో వారిని వెంటనే కస్టడీలోకి తీసుకొని విచారించి ఆమె మరణం వెనుక ఉన్న నిజాలను పోలీసులు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జిల్లా కలెక్టర్ స్పందించి ఆ దళిత మహిళ కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని ఎంఎస్ పి జిల్లా నాయకుడు దేవరాజ్ మాదిగ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కుప్పం మాజీ మండలాధ్యక్షుడు మురుగేష్ మాదిగ, రామకుప్పం మండలం అధ్యక్షుడు గోవిందప్ప మాదిగ, శాంతిపురం మండల అధ్యక్షుడు కోదండప్ప మాదిగ పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని దంపతుల పరిస్థితి విషమం

మదనపల్లె క్రైమ్ సూర్యా వాస్తవం న్యూస్ :

ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొని వెళ్లిపోవడంతో భార్యా భర్తలకు తీవ్ర గాయాలై అపస్మారక స్థితికి చేరుకున్నారు. ఈ ఘటన గుర్రంకొండ మండలంలో ఆదివారం జరిగింది. ఎస్ఐ మధు





రామచంద్రుడు తెలిపిన వివరాల మేరకు.. అన్నమయ్య జిల్లా చిన్నమండ్యం(%వీ%) కేసాపురానికి చెందిన దంపతులు లక్ష్మీదేవి, శివశంకరయ్య సొంత పనిమీద ద్విచక్ర వాహనంలో గుర్రంకొండకు బయలుదేరారు స్కూటర్ మార్గ మధ్యంలోని చిట్టిబోయినపల్లి వద్దకు రాగానే వాళ్ల బైకును గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లి పోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ దంపతులను గుర్రంకొండ 108 సిబ్బంది చికిత్సల నిమిత్తం హుటాహుటిన మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్యం అందించింది. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు మెరుగైన వైద్యం అందించినప్పటికీ వారి ఆరోగ్యం కుదుటపడకపోవడంతో, డాక్టర్ల సలహా మేరకు కుటుంబీకులు దంపతులను వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధురామ చంద్రుడు తెలిపారు.

## కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్యాయత్నం

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :

కుటుంబ కలహాలతో ఓ వివాహిత విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డట్లు నిమ్మనపల్లె ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు..




మండలంలోని స్థానిక వెంకోజి గారిపల్లెకు చెందిన భగవాన్ భార్య పల్లవి(19)ని ఆమె భర్త భగవాన్ మద్యం తాగొచ్చి కొట్టడంతో ఆమె తీవ్ర మనస్థాపం చెందింది. జీవితంపై విరక్తి చెంది, ఇంట్లోని పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి బాధితురాలని వెంటనే మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించగా, అస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు ఆమెకు వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటోంది. ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు

## కర్ణాటకలో సత్తా చాటిన మదనపల్లె యూత్ కరాటే క్లబ్ విద్యార్థులు..

కటా విభాగంలో 14 పతకాలు కైవసం..

గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్.సురేష్ కు ఘనసన్మానం...

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :

క్రమశిక్షణ, సహనం, పతకాలు సాధించాలనే పట్టుదల మదనపల్లె యూత్ కరాటే విద్యార్థుల ప్రతిభ కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో జరిగిన జాతీయ స్థాయి కరాటే, కుంగ్‌ఫు ఓపెన్ పోటీలలో పాల్గొన్న వివిధ రాష్ట్ర వారిని మంత్ర ముగ్ధులను చేశాయి. ఆదివారం కర్ణాటక రాష్ట్రం బెంగళూరు పట్టణం, హొసూర్ మెయిన్ రోడ్ ఎన్.ఎం.ఆర్ కన్వెన్షన్ సెంటర్ నందు ఎస్.ఎస్.కె.గోజిరియో కరాటే చీఫ్ రెఫ్రీ క్యోషి ఎం.కన్నన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కరాటే మరియు కుంగ్ ఫూ ఓపెన్ ఛాంపియన్‌షిప్ - 2024 కరాటే పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో మదనపల్లె యూత్ కరాటే క్లబ్ విద్యార్థులు పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు.ఇతర రాష్ట్రాల నుండి హాజరైన వారితో పోటీపడి 14 పథకాలు సాధించారు. వీరిలో ఎస్.ముహీబుల్ రెహమాన్ (17సం) కటా విభాగంలో ప్రథమ స్థానం, ఎస్. మహ్మద్ ఐమన్ (12సం) కటా విభాగంలో ప్రథమ స్థానం,ఎస్.కాలేషా మస్తాన్ (13,స%శీ%) కటా విభాగంలో ప్రథమ స్థానం,పి.చారుకేష్ రాయల్ (10సం) కటా విభాగంలో ప్రథమ స్థానం,పి.ప్రజ్వల్ రాయల్ (7సం) కాటా విభాగంలో ప్రథమ స్థానం,ఎన్.ప్రీతమ్ తేజ్ (9సం) కటా విభాగంలో ద్వితీయ స్థానం,కె.థానాష్ కుమార్ రెడ్డి (10సం) కటా విభాగంలో ద్వితీయ స్థానం,ఎస్.అర్షియా అంజుమ్ (12సం) కటా విభాగంలో ద్వితీయ స్థానం,డి.హేమాన్ష్ (6సం) కటా విభాగంలో ద్వితీయ స్థానం,బి.తేజస్విని (10సం) కటా విభాగంలో ద్వితీయ స్థానం,జి.ప్రణీత్ (11సం) కటా విభాగంలో ద్వితీయ స్థానం,ఎస్.జైత్ర మధుర్ (16సం) కట విభాగంలో ద్వితీయ స్థానం,డి.ఎల్.భాను (12సం) కటా విభాగంలో ద్వితీయ స్థానం,జి.ఇషికా (8సం) కటా విభాగంలో తృతీయ స్థానంతో పతకాలు సాధించారు.ఈ సందర్భంగా మదనపల్లె యూత్ కరాటే విద్యార్థుల ప్రతిభను నిర్వహకులు ప్రశంసించారు.ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్స్ డాక్టర్




ఏ.ఆర్.సురేష్ ను ఎస్.ఎస్.కె గోజిరియో కరాటే చీఫ్ రెఫ్రీ క్యోషి ఎం.కన్నన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.బెంగుళురులో విద్యార్థులు ప్రతిభను చాటడంలో శిక్షణ ఇచ్చిన మదనపల్లె యూత్ కరాటే క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఏ.ఆర్.సురేష్ ను పలువురు పట్టణ ప్రముఖులు,కరాటే విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

## మదనపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇన్నోవా - టెంపో ఎదురెదురు ఢీకొని ఐదుగురికి తీవ్ర గాయాలు...

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :

మదనపల్లె బసినికొండ వద్ద ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఐదుగురు తీవ్రంగా



గాయపడి మదనపల్లి జిల్లా ఆస్పత్రిలో చేరారు. ఘటనపై









మదనపల్లె తాలుకా సీఐ కళా వెంకట రమణ వివరాల మేరకు..హిందూపురానికి చెందిన అస్లాం బాషా(58), తన భార్య ఫరీదా, అమ్మ రజియా, తమ్ముడు నూర్ అహ్మద్‌తో కలిసి చిత్తూరు జిల్లాలోని వి.కోట వద్ద ఉన్న విరుపాక్షి పురానికి వచ్చాడు.పక్షవాతంతో బాధపడుతున్న తన తల్లికి నాటు మందు తీసుకున్నారు. తిరిగి స్వగ్రామానికి ఇన్నోవా కారులో వెళ్తుండగా, మార్గమధ్యంలోని మదనపల్లె బసినికొండ వై జక్షన్ వద్ద బీ కొత్తకోట నుంచి పుంగునూరుకు వెళుతున్న రామాంజులు(27) బొలెరో- ఇన్నోవా ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు వాహనాలు రోడ్డుపైన బోర్లపడి నుజ్జు నుజ్జు కాగా వాహనాల్లో ఉన్న ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గమనించి 108కో సమాచారం అందించడంతో మదనపల్లె రామసముద్రం 108 సిబ్బంది చతగాత్రులను వెంటనే స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.





## హ్యాట్రిక్ కొట్టేసిన ఎనర్జిటిక్ స్టార్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హ్యాట్రిక్ కొట్టేసాడు. అయితే అది హిట్లు కొట్టడంలో కాదులెండి. ఫ్లాప్స్ లో మాత్రమే. అవును మనోడు ముచ్చటగా మూడు ఫ్లాప్ లు కొట్టేసాడు. వారియర్, స్కంద లేటెస్ట్ రిలీజ్ డబుల్ ఇస్మార్ట్ తో బ్యాక్ టు బ్యాక్ డిజాస్టర్స్ సాధించాడు. మాస్ చిత్రాల మోజులో తన స్ట్రాంగ్ జోన్ వదిలేసి పరాజయాల బాట పట్టాడు రామ్ పోతినేని. రామ్ లాస్ట్ మూడు సినిమాలు వేటికవే పోటీపడి మరి ఫ్లాప్స్ అయ్యాయి. ఒకసారి రామ్ ఫ్లాప్స్ గమనిస్తే ముందుగా తమిళ దర్శకుడు లింగుస్వామి దర్శకత్వంలో వచ్చిన వారియర్. దాదాపు ఓ ఆరు ఏడూ ఏళ్ల క్రితం బన్నీ హీరోగా రావాల్సిన సినిమాను రామ్ తో తెరకెక్కించి దారుణమైన ఫ్లాప్ ఇచ్చాడు లింగుస్వామి. అసలు ఈ దర్శకుడితో సినిమా ఎలా చేసాడో రామ్ కే తెలియాలి. ఇక రెండవ సినిమా స్కంద. భారీ యాక్షన్ చిత్రాల దర్శకుడు బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో ఓవర్ మాస్, వయసుకు మించిన పాత్రలో నటించి ఫ్లాప్ తెచ్చుకున్నాడు. ఇక లేటెస్ట్ రిలీజ్ డబుల్ వారియర్ సంగతి సరేసరి. రిలీజ్ అయిన రెండవ రోజే థియేటర్లు కాళీ అయ్యాయంటే ఎంతటి దారుణమైన డిజాస్టరో అర్థం చేసుకోవాలి. రామ్ ను ఆడియన్స్ నేను శైలజ, రెడీ, దేవదాస్ వంటి లవర్ బాయ్ రోల్స్ లో చుడాలిఅనుకుంటే ఈ హీరో మాస్ జపం చేస్తూ సూపర్ ఫ్లాప్స్ అందుకుంటున్నాడు. ఇక్కడ ఇంకో విశేషం ఏంటంటే మిస్టర్ బచ్చన్ తో ఫ్రెష్ గా డబుల్ డిజాస్టర్ ఇచ్చిన హరీష్ శంకర్ తో సినిమా చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం. ఇప్పటికయిన మేల్కొని పెదనాన్న 'స్రవంతి రవికిశోర్' సూచనల ప్రకారం వెళ్తే కెరిర్ బాగుంటుంది, లేదంటే ఇండస్ట్రీలో ఫ్లాప్ స్టార్ అనే బిరుదు తీసుకోవాల్సి వస్తుందని ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు





## జానీ మాస్టర్‌కు సన్మానం

టాలీవుడ్ స్టార్ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌ను నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. తెలుగులో స్టార్ కొరియోగ్రాఫర్‌గా ఎదిగిన జానీ మాస్టర్ ఒక తమిళ సినిమాకు నేషనల్ అవార్డును దక్కించుకున్నారు.
తిరుచిత్రంబళం సినిమాలో మేఘం సాంగ్‌కి గాను జానీ మాస్టర్‌కి నేషనల్ అవార్డు లభించింది. ఈ చిత్రంలో ధనుష్ హీరోగా, నిత్యామీనన్ హీరోయిన్‌గా నటించారు. తెలుగులో తిరు పేరుతో ఈ సినిమాను రిలీజ్ చేశారు. జాతీయ అవార్డు సాధించిన జానీ మాస్టర్‌ను తెలుగు ఫిలిం అండ్ టీవీ డ్యాన్సర్స్, డాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో తెలుగు ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, తెలుగు ఫిలిం ఛాంబర్, తెలుగు ఫిలిం ఫెడరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేసిన ఒక సాంగ్ కారణంగా ఆయనకి బెస్ట్ కొరియోగ్రాఫర్ కేటగిరీలో అవార్డు దక్కింది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే జానీ మాస్టర్ తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తి, ఆయన స్వస్థలం నెల్లూరు. అనిరుద్ మ్యూజిక్ అందించిన తిరుచిత్రంబళం సినిమాను సన్ పిక్చర్స్ బ్యానర్ మీద అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. డైరెక్ట్ చేసిన ఈ సినిమా ఆ రోజుల్లో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమాకు గాను జానీ మాస్టర్ చేసిన మేఘం కరిగేనా అనే సాంగ్ కొరియోగ్రఫీ చూసిన జ్యూరీ మెంబర్లు ఫిదా అయిపోయారు. కానీ ఈ అవార్డుని ఆయన మరొక కొరియోగ్రాఫర్‌తో కలిసి పంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సతీష్ కృష్ణన్‌తో కలిసి జానీ మాస్టర్ ఈ అవార్డుని అందుకోబోతున్నారు. జానీ మాస్టర్ గతంలో కూడా 67వ నేషనల్ అవార్డుల్లో బెస్ట్ కొరియోగ్రఫీ అవార్డు అందుకున్నారు. అప్పుడు కన్నడ సినిమా యువరత్నలోని సాంగ్‌కి అందుకున్నారు. తెలుగు డ్యాన్స్ మాస్టర్ రెండు సార్లు వేరే భాషల్లో నేషనల్ అవార్డు అందుకోవడం గమనార్హం. దీంతో జానీ మాస్టర్‌కు సినీ ప్రముఖుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## ఆసుపత్రిలో చేరిన హీరో మోహన్ లాల్

మలయాళీ హీరో మోహన్ లాల్ ఆసుపత్రిలో చేరారు. తీవ్ర జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది రావడంతో ఆయనను కొచ్చిలోని అమృత ఆసుపత్రిలో చేర్చారు. ఈ విషయాన్ని ఆసుపత్రి అధికారులే స్వయంగా వెల్లడించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి మెరుగుపడడమే కాకుండా పూర్తిగా కోలుకునే వరకు 5 రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. రద్దీ ప్రదేశాలతోపాటు షూటింగ్స్ కు కొన్నిరోజులపాటు దూరంగా ఉండాలని మెడికల్ బులెటిన్ చెబుతోంది. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉందని, మోహన్ లాల్ కోలుకుంటున్నారని మెడికల్ బులెటిన్ పేర్కొంది. మోహన్‌లాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారనే వార్త తెలియగానే అభిమానులు ఆందోళనకు గురయ్యారు. తమ అభిమాన హీరో త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు. మరోవైపు మోహన్‌లాల్ ఆసుపత్రిలో చేరడంపై పలు సామాజిక మాధ్యమాల్లో వస్తున్నాయి. మోహన్ లాల్ ప్రస్తుతం ఎంపురాన్ చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి స్వయంగా దర్శకత్వం వహించగా.. బరోసిన్ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌ను పూర్తి చేసి కొచ్చికి తిరిగి వచ్చిన తర్వాత ఆయనకు జ్వరం వచ్చినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మోహన్ లాల్ ప్రస్తుతం కోలుకుంటున్నారని ఆసుపత్రి వర్గాలు అధికారికంగా ప్రకటించారు. నటుడికి వైరల్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ ఉన్నట్లు తెలిపారు.



## చిరు సినిమాకు నో చెప్పింది

చిరంజీవి హీరోగా వశిష్ట దర్శకత్వంలో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'విశ్వంభర'. చిరు సరసన త్రిష కథానాయికగా నటిస్తోంది. త్రిషతో పాటు మరో ఐదుగురు హీరోయిన్స్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. జగదేక వీరుడు అతిలోక సుందరి, అంజి వంటి చిత్రాల తర్వాత మరోసారి చిరంజీవి చేస్తోన్న సోషియో ఫాంటసీ మూవీ ఇది. బింబిసార చిత్రంతో సూపర్ హిట్ కొట్టిన దర్శకుడు విశిష్ట రెండవ సినిమా విశ్వంభర. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. కాగా ఈ సినిమాలో సందర్భానుసారం ఓ స్పెషల్ సాంగ్ చిత్రీకరించాల్సి ఉంది. ఈ స్పెషల్ సాంగ్ లో చిరుతో కలిసి రొమాన్స్ చేసేందుకు హీరోయిన్ ను వెతికే పనిలో ఉంది యూనిట్. ఇందులో భాగంగా డాన్స్ డాల్ శ్రీలీలను సంప్రదించారు. భారీ రెమ్యునరేషన్‌ను ఇస్తామని చెప్పినా శ్రీలీల ఈ అఫర్ ను సున్నితంగా తిరస్కరించినట్లు సమాచారం. అందుకు కారణం లేకపోలేదు. ఇటీవల బాలయ్య నటించిన భగవంత్ కేసరి చిత్రంలో ఆయనకు కూతురిగా నటించింది శ్రీలీల. అదే వయసున్న చిరుతో ఐటం సాంగ్ చేయడం ఆమె కెరీర్ కు అంత కరెక్ట్ కాదని భావించి నో చెప్పినట్టు తెలుస్తోంది. దీంతో మేకర్స్ మరో హీరోయిన్‌ను వెతుక్కునే పనిలో ఉన్నారు. విశ్వంభర సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా జనవరి 10న విడుదల చేయబోతున్నారు. కాగా ఆగస్ట్ 22న మెగాస్టార్ పుట్టినరోజు.. ఈ సందర్భంగా విశ్వంభర ట్రైలర్ తో పాటు, నెక్ట్స్ మూవీకి సంబంధించిన ప్రకటన కూడా ఉంటుందని భావిస్తున్నారు. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న విశ్వంభర ను యువి క్రియేషన్స్ బ్యానర్ పై వంశీ, ప్రమోద్ లు నిర్మిస్తున్నారు.








## సౌరవ్ గంగూలీపై బెంగాలీ నటి ఆగ్రహం!

ఇటీవల కోల్‌కతాలోని ఆర్జీకార్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. నిందితుడిని కఠినంగా శిక్షించాలంటూ నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ స్పందించారు. దోషులను కఠినంగా శిక్షించాలని దాదా డిమాండ్ చేశారు. అయితే ఈ ఒక్క ఘటనతో కోల్‌కతా, వెస్ట్ బెంగాల్ సురక్షితంగా లేదనే వాదన సరికాదన్న దాదాపై బెంగాలీ నటి శ్రీలేఖ మిత్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. సౌరవ్ గంగూలీ మీడియాతో మాట్లాడుతూ%ఔ% 'ఇది దురదృష్టకరమైన ఘటన. దోషులను కఠినంగా శిక్షించాలి. ఇది అత్యంత క్రూరమైన చర్య. మహిళల రక్షణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. ఇలాంటి ఘటనలు ఎక్కడైనా జరగవచ్చు. ఈ ఒక్క ఘటనతో దేశంలో భద్రత లేదనే వాదన సరికాదు. భారత్ అద్భుతమైన దేశం. వెస్ట్ బెంగాల్ సహా అన్ని రాష్ట్రాల్లో భద్రత కఠినంగా ఉంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. అమ్మాయిల రక్షణకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలి' అని అన్నారు. సౌరవ్ గంగూలీ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని బెంగాలీ నటి శ్రీలేఖ మిత్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. 'గంగూలీ.. మీ వాఖ్యలు చాలా బాధకరంగా ఉన్నాయి. ప్రజలు మిమ్మల్ని, మీ తాతను, మీ క్రికెట్‌ని, మీ టీవీ షోను నెత్తిన పెట్టుకున్నందుకు.. మహారాజాగా మిమ్మల్ని పిలుచుకున్నందుకు మాకు బాగా బుద్ధి చెప్పారు. అత్యంత క్రూరమైన ఘటనను ఓ సాధారణ సంఘటన అని ఎలా అన్నారు?' అని శ్రీలేఖ ఫైర్ అయ్యారు. శ్రీలేఖ వ్యాఖ్యలపై దాదా స్పందించారు. తన వ్యాఖ్యలను ఎలా అర్థం చేసుకున్నారో తెలియడం లేదన్నారు. నేరస్థులకు కఠినమైన శిక్ష విధించాలని తాను డిమాండ్ చేశానని, మళ్లీ ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకూడదని కోరుకున్నానన్నారు.




## వెస్టిండీస్ కు సొంత గడ్డపై గట్టి షాక్

### సౌతాఫ్రికా జట్టు 1-0 తేడాతో టెస్టుల సిరీస్ కైవసం

వెస్టిండీస్ కు సొంత గడ్డపై గట్టి షాక్ తగిలింది. తాజాగా జరిగిన రెండు టెస్టుల సిరీస్ ను సౌతాఫ్రికా జట్టు 1 %-% 0 తో కైవసం చేసుకుంది. మొదటి టెస్టు డ్రాగా ముగిసిన తర్వాత, రెండవ టెస్టులో 40 పరుగుల తేడాతో సఫారీలు గెలిచారు. రెండో టెస్ట్ లో మొదటి ఇన్నింగ్స్ లో దక్షిణాఫ్రికా 160 స్కోర్ చేయగా, విండీస్ 144 పరుగులకే పరిమితమైంది. ఇక స్వల్ప లీడ్ తో రెండో ఇన్నింగ్స్‌లో సఫారీ జట్టు 246 రన్స్ చేసి, మొత్తంగా 263 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఇక కరీబియన్ జట్టు మాత్రం తాగేట్ ను ఛేదించే క్రమంలో కేవలం 222 స్కోరుకే ఆలౌట్ అయ్యింది. దింతో 40 పరుగుల తేడాతో సఫారీలు గెలిచి విజయాన్ని అందుకున్నారు. ఇక ఈ టెస్ట్ లో అద్భుతంగా రాణించిన సఫారీ ఆటగాడు వియాన్ ముల్డర్ రెండు ఇన్నింగ్స్ లో కలిపి 6 వికెట్లు, 34 పరుగులు జోడించడంతో ప్లేయర్ అఫ్ ది మ్యాచ్ ను అందుకున్నాడు. ఇక సిరీస్ లో అద్భుతంగా రాణించిన కేశవ్ మహారాజ్ 13 వికెట్లు తీయడంతో ప్లేయర్ అఫ్ ది సిరీస్ ను కైవసం చేసుకున్నాడు.

## వినేశ్‌కు సొంతూరు ప్రజల బహుమతి!



భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ స్వదేశంకు చేరుకున్న సంగతి తెలిసిందే. ఢిల్లీ విమానాశ్రయంలో భారీఎత్తున అభిమానులు ఆమెకు వెల్‌కమ్ చెప్పారు. భారత రెజ్లర్లు బజ్‌రంగ్ పునియా, సాక్షి మలిక్‌లు వినేశ్‌ను స్వాగతించిన అనంతరం తనతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. అభిమానులకు అభివాదం చేస్తూ సాగిన వినేశ్ భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇక తన స్వగ్రామం హరియాణాలోని బలాలిలో కూడా ఘనస్వాగతం లభించింది.
ఢిల్లీ నుంచి దాదాపు 10 గంటల పాటు ప్రయాణించి వినేశ్ ఫొగాట్ తన గ్రామానికి చేరుకున్నారు. వినేశ్ రాక కోసం ఎదురుచూసిన సొంతూరు ప్రజలు గొప్ప బహుమతిని ఇచ్చారు.గ్రామస్థులు వినేశ్‌కు రూ.21 వేల ప్రైజ్‌మనీ ఇచ్చారు. బలాలి గ్రామానికి చెందిన వాచ్‌మన్ కూడా రూ.100 ఇచ్చాడు. రూ.21 వేలు పెద్ద మొత్తం కాకపోయినా వారి ప్రేమను అలా తెలియజేశారు. అంతేకాదు 750 కేజీల లడ్డూలను తయారు చేసి గిఫ్ట్ ఇచ్చారు. ఆ లడ్డూను గ్రామమంతా పంచారు.పారిస్ ఒలింపిక్స్‌లో 50 కేజీల విభాగంలో వినేశ్ ఫొగాట్ ఫైనల్‌కు దూసుకెళ్లిన విషయం తెలిసిందే. అయితే 100 గ్రాముల అదనపు బరువు కారణంగా ఆమెపై అనర్హత వేటు పడింది. దాంతో భారత అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. కాస్‌లోనూ మనకు తీర్పు అనుకూలంగా రాలేదు. దాంతో వినేశ్ రెజ్లింగ్‌కు వీడ్కోలు పలికారు. రిటైర్‌మెంట్ నిర్ణయంపై వెనక్కి వచ్చేలా ఒప్పిస్తానని ఆమె పెద్దనాన్న మహవీర్ ఫొగాట్ చెప్పారు. మహవీర్ మాటలతో వచ్చే ఒలింపిక్స్‌లో ఆమెను చూస్తామనే నమ్మకం ఉందని ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## అండర్-19 టీ20 ఉమెన్స్ ప్రపంచకప్ షెడ్యూల్ విడుదల

అండర్-19 టీ20 మహిళల ప్రపంచకప్ షెడ్యూల్ విడుదల అయ్యింది. మలేసియా వేదికగా 2025లో జరగనున్న ఉమెన్స్ వరల్డ్ కప్ షెడ్యూల్‌ను ఆదివారం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) విడుదల చేసింది. మొత్తం 16 జట్లు నాలుగు గ్రూపులుగా విడిపోయి పోటీ పడనున్నాయి. గ్రూప్-%ూ%లో ఇండియా, విండీస్, శ్రీలంక, మలేసియా ఉన్నాయి. గ్రూప్ %దీ%లో ఇంగ్లండ్, పాకిస్థాన్, ఐర్లాండ్, %ఖూూ% ఉన్నాయి. గ్రూప్ %జ%లో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఆఫ్రికా క్వాలిఫైయర్, సమోవాలు ఉన్నాయి. గ్రూప్ %ణ%లో ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఆసియా క్వాలిఫైయర్, స్కాట్లాండ్ లు ఉన్నాయి. కాగా.. ఈ మెగా టోర్నీలో జనవరి 18 నుంచి 24 గ్రూప్ దశ, 25 నుంచి 29 వరకు సూపర్ సిక్స్, 31న రెండు సెమీ ఫైనల్స్(ఫిబ్రవరి 1 రిజర్వ్ డే), ఫిబ్రవరి 2న ఫైనల్ మ్యాచ్(3న రిజర్వ్ డే) జరగనున్నట్లు ఐసీసీ తెలిపింది. డిఫెండింగ్ ఛాంపియన్స్ ఇండియా తన తొలి మ్యాచ్ లో జనవరి 19న వెస్టిండీస్‌తో తలపడనుంది.



## టీమ్ఇండియాతో టెస్టు సిరీస్ కు కమిన్స్ దూరం

భారత జట్టు ఈ ఏడాది చివరిలో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనలో బోర్డర్- గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్, ఆస్ట్రేలియా జట్లు ఐదు మ్యాచుల టెస్టు సిరీస్ ఆడనున్నాయి. ఈ సిరీస్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను ఇప్పటికే క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. నవంబర్ 22 నుంచి ప్రారంభం కానున్న ఈ సిరీస్ కోసం క్రికెట్ అభిమానులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాగా.. ఈ కీలక సిరీస్ కు ముందు ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. రెండు నెలల పాటు ఆటకు విరామం తీసుకున్నాడు. ఈ విషయాన్ని అతడే స్వయంగా వెల్లడించాడు. శారీరకంగా, మానసికంగా ఎలాంటి ఒత్తిడి లేకుండా టీమ్ఇండియాతో సిరీస్ నాటికి తాజాగా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ నుంచి వరుసగా కమిన్స్ అన్ని మ్యాచులు, సిరీస్‌లు ఆడుకుంటూ వస్తున్నాడు. అతడి నాయకత్వంలోఆస్ట్రేలియా డబ్ల్యూటీసీ విజేతగా నిలిచింది. అంతేనా వన్డే ప్రపంచకప్‌ను సొంతం చేసుకుంది. ఇలాగనే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోని కైవసం చేసుకోవాలని కమిన్స్ భావిస్తున్నాడు. ఫాక్స్ స్పోర్ట్స్‌తో అతడు మాట్లాడుతూ.. 'కొంచెం విరామం తరువాత ఎవరైనా సరే తాజాగా కనిపిస్తారు. అందుకని ఆటకు దూరం అయ్యానని బాధపడాల్సిన అవసరం లేదు. గతేడాది ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ నుంచి సుదీర్ఘంగా బౌలింగ్ చేస్తున్నాను. గత 18 నెలలుగా బ్రేక్ తీసుకోలేదు. 7 నుంచి 8 వారాలు విశ్రాంతి తీసుకుంటాను. దీంతో వేసవిలో మళ్లీ చెలరేగేందుకు అవసరం అయిన శక్తిని పొందుతాను. ఈజీగా బౌలింగ్ చేయడంతో పాటు గాయాల పాలు అవ్వకుండా ఉంటాను.' అని కమిన్స్ అన్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ గెలవడం తన లక్ష్యమని చెప్పాడు.

భారత్ %-% ఆస్ట్రేలియా 5 మ్యాచుల టెస్టు సిరీస్ షెడ్యూల్ ఇదే..

మొదటి టెస్టు - పెర్త్ వేదికగా నవంబర్ 22 నుంచి 26 వరకు
రెండో టెస్టు - అడిలైడ్ వేదికగా డిసెంబర్ 6 నుంచి 10 వరకు
మూడో టెస్టు - బ్రిస్బేన్ వేదికగా డిసెంబర్ 14 నుంచి 18 వరకు
నాలుగో టెస్టు - మెల్‌బోర్న్ వేదికగా డిసెంబర్ 26 నుంచి 30 వరకు
ఐదో టెస్టు - సిడ్నీ వేదికగా జనవరి 3 నుంచి 7 వరకు

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).